



# ప్రభాత సమాచారం

https: epaper.
prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ బుధవారం | 1 జనవరి 2025 | ■ 10 పేజీలు


# గ్రాండ్ వెల్‌కమ్ New Year 2025




■ కోటి ఆశలతోకొత్త పొద్దు ■ తుళ్లింత.. థ్రిల్లింత ■ పాత సంవత్సరానికి వీడ్కోలు ■ న్యూ ఇయర్‌కు స్వాగతం పలికిన యువత
■ అంబరాన్నంటిన వేడుకలు ■ కిటకిటలాడిన బేకరీలు ■ సందడిగా బార్లు, రెస్టారెంట్లు ■ న్యూయర్ సందేశాలతో హోరెత్తిన ఫోన్లు
■ మార్కెట్‌లో న్యూ ఇయర్ సందడి ■ కేకులకు భలే గిరాకీ ■ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జోరు అందుకున్న మద్యం, మాంసం విక్రయాలు
■ ఆనందోత్సవాల్లో మునిగితేలిన యువత ■ ఫాంహౌస్‌లు, పొలాల వద్ద వేడుకలు ■ ప్రధాన వీధుల్లో పోలీసుల భద్రతా చర్యలు..

కాలం నిజంగా బహురూపినే..
ఎంతకూ అర్థం కాదు..మల్లెలను పూయిస్తుంది..
ముల్లులను మొలిపిస్తుంది.. మంచికో.. చెడుకో..!
పువ్వున్న చోటే ముల్లు కూడా ఉంటాయని
నిన్నటి కాలం మనకొక బతుకు పాఠాన్ని నేర్పింది..!
కాలం ఒక్కరీతిగా సాగిపోదని... కాలానుగుణంగా
మనమే దారి, దిశను మార్చుకోవాలని జీవన సత్యాన్ని
చెప్పకనే చెబుతుంది. అందుకే... నిన్నటి చీకట్లను
పూర్తిగా చెరిపేసి రేపటి కొత్త వెలుగును కళ్లనిండా
నింపుకుందాం.. కాలంతో పాటు జీవన
గమనాన్ని మార్చుకుంటూ ముందుకుపోదాం.

తీపి, చేదుల కలయికతో కూడిన 2024 సంవత్సరానికి వీడ్కోలు పలికిన యువత నూతనోత్సాహంతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలికింది. 2025లో తమ కలలు నెరవేరాలని, ఉన్నత స్థాయిలో నిలపాలని ఇలా ఎవరికి తోచినవిధంగా వారు ఉత్సాహపూరిత వాతావరణంలో కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. యువత కేకులు కట్‌చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఒకరినొకరు స్వీట్లు తినిపించుకొని ఆనందోత్సాహాలతో నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. విందులు, వినోదాలతో అర్థరాత్రి వరకు స్నేహితులు, బంధుమిత్రులతో ఆనందంగా గడిపి అనంతరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కాగా, మితిమీరిన ఉత్సాహాన్ని పోలీసులు కట్టడి చేశారు. బ్రీత్ ఎనలైజర్లతో ప్రధాన కూడళ్ల వద్ద పోలీసులు పహారా నిర్వహించారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతా చర్యలు చేపట్టారు.

## నిర్మల్ ఉత్సవాలను విజయవంతం చేయాలి

■ నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలి
అధికారులు సమన్వయంతో నిర్మల్ చరిత్ర తెలిసేలా
వివిధ శాఖల స్టాళ్లను ఏర్పాటు చేయాలి

నిర్మల్ ఉత్సవాలకు ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో నిర్మల్ ఉత్సవాల కార్యక్రమం ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 'నిర్మల్ ఉత్సవాలు' పేరిట జనవరి 6నుంచి 8వ తేదీ వరకు ఎన్టీఆర్ మినీ స్టేడియంలో కార్యక్రమానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.



## సరిహద్దుల్లో పులులు

సిర్పూర్(టి) సరిహద్దు అటవీ ప్రాంతంలో 2 పులుల సంచారం
అటవీ ప్రాంతంలో ఆడ, మగ పులి అడుగులను గుర్తించినట్లు వెల్లడి
ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డీఎఫ్ఓ నీరజ్ కుమార్ సూచన

## ఆదివాసీల సమస్యల పరిష్కారంలో రాయి సెంటర్లు కీలకమైనవి

గోండ్వాన పంచాయతీ రాయిసెంటర్లే ఆదివాసీలకు న్యాయస్థానాలని, ప్రతీ సమస్యకు పరిష్కారం అక్కడే లభిస్తుందని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. మంగళవారం ఉట్నూర్ మండలంలోని కేబి కాంప్లెక్స్ పీఎంఆర్సి భవనంలో జరిగిన గోండ్వాన పంచాయతీ రాయిసెంటర్ 38వ వార్షికోత్సవ మహోత్సవంలో పాల్గొన్నారు.



## నూతన సంవత్సరం వేడుకల్లో విషాదం

■ చింతలమానేపల్లి మండలంలో అతివేగానికి ఇద్దరు బలి
■ దండేపల్లి మండలంలో బైక్ అదపుతప్పి ఇద్దరు..
■ ఇప్పలగూడ సమీపంలో ఒక్కసారిగా అదుపుతప్పిన బైక్..
■ అక్కడిక్కడే ఇద్దరు మృతి ■ దిందా గ్రామంలో విషాద ఛాయలు
■ మరొకరి పరిస్థితి విషమం ■ ఇద్దరి తీవ్ర గాయాలు
■ నూతన సంవత్సరం వేళ రెండు కుటుంబాల్లో విషాదం..







నూతన సంవత్సర వేడుకల్లో విషాదం నెలకొంది. వేర్వేరు ప్రాంతాల్లో బైక్ అదుపు తప్పి నలుగురు దుర్మరణం పాలయ్యారు. మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలంలో స్నేహితులతో కలిసి దావత్ చేసుకొని తిరిగి వస్తుండగా బైక్ అదుపు తప్పి కాల్వలో పడిన సంఘటనలో మంగళవారం రాత్రి ఇద్దరు యువకులు మృతి చెందారు. మండల కేంద్రానికి చెందిన మంద రాజు (35), జిల్లాపెల్లి పవన్‌కళ్యాణ్(25)లు బైక్‌పై దండేపల్లి శివారులో అటవీ ప్రాంతంలో న్యూ ఇయర్ పార్టీ చేసుకున్నారు. అనంతరం బైక్‌పై ఇంటికి వస్తుండగా కడెం ప్రధాన కాలువ పక్కన గల 28వ డిస్ట్రిబ్యూటరీ కాలువలో ప్రమాదశాత్తు బైక్‌తో సహా పడి మృతి చెందారు. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో అతివేగం, నిర్లక్ష్యం ఇద్దరి ప్రాణాలను బలి తీసుకుంది. ముగ్గురు స్నేహితులు బైక్‌పై వస్తుండగా మండలంలోని ఇప్పలగూడ గ్రామ సమీపంలో అదుపుతప్పింది. ఈ ఘటనలో చింతలమానేపల్లి మండలందింద గ్రామానికి చెందిన మెస్రం సాయి, నైతం అజయ్ మృతి చెందగా, ఇప్పలగూడకు చెందిన మొగవెల్లికి చెందిన ఆత్రం షణ్ముఖకు తీవ్ర గాయాలయ్యాయి. నూతన సంవత్సరం వేళ రోడ్డు ప్రమాదం రెండు కుటుంబాల్లో విషాదం నింపింది.





# విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే

**ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా - ఇంటర్ విద్యార్థుల కోసం రూపొందించిన అభ్యాస దీపికలను ఆవిష్కరించిన కలెక్టర్**

**ఆదిలాబాద్, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)** విద్యార్థుల భవిష్యత్ ఉపాధ్యాయులపైనే ఉందని వారిని మంచి మార్గంలో నడిపేందుకు, ఉన్నత శిఖరాలకు చేరుకొనేల కృషి చేయాలని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. ఆరోగ్య కళాశాలలో భాగంగా మంగళవారం జిల్లా ప్రజాపరిషత్ సమావేశం మందిరంలో ఇంటర్ విద్యార్థుల కోసం రూపొందించిన అభ్యాస దీపికలను ఆవిష్కరించి, కళాశాల ప్రిన్సిపల్స్, లెక్చరర్లకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో మంచి ఆరోగ్య అలవాట్లను, మార్పు కోసం ఆరోగ్య పాఠశాల, కళాశాల రూపొందించడం జరిగిందని తెలిపారు. ఆరు సూత్రాలపై అవగాహన కల్పించి, విద్యార్థులు పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించేందుకు, పరీక్షల సమయంలో ఒత్తిడికి గురికాకుండా సజావుగా పరీక్షలు వ్రాసేందుకు, విద్యార్థుల భవిష్యత్ను తీర్చిదిద్దేందుకు ప్రణాళిక ప్రకారం అభ్యాస కరదీపికలు అర్థమయ్యేలా వివిధ ప్రిన్సిపల్స్, లెక్చరర్ల సహాయంతో రూపొందించడం జరిగిందని తెలిపారు. కళాశాలలకు విద్యార్థులు రోజూ వచ్చేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని, గైర్హాజరు కాకుండా చూడాలని తెలిపారు. గైర్హాజరైన విద్యార్థుల పై ప్రత్యేక దృష్టి సారించాలని, అవసరమైతే హెూమ్ విసిట్ చేయాలని తెలిపారు. ఏబిసిలుగా ఏర్పాటు చేసి విద్యార్థులను అడాప్ చేసుకొని, రివిజన్ లో, ప్రత్యేక తరగతులలో ఈ కరదీపికలు ఉపయోగించి అభ్యాస సామర్థ్యాలను పెంపొందించాలని సూచించారు. ఈ సందర్భంగా వివిధ సబ్జెక్టుల పై తెలుగు, హిందీ, మ్యాథ్స్, కెమిస్ట్రీ, ఇంటర్నెట్, ఫిజిక్స్, చరిత్ర, తదితర వాటి పై అభ్యాస కరదీపికలు రూపొందించిన ఉపాధ్యాయులు, రిసోర్స్ పర్సన్లతో రూపొందించిన తీరును వారి మాటల్లోనే తెలుసుకున్నారు. సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి సి.రవీందర్, ప్రిన్సిపాల్ గణేష్ కుమార్, కే.విఠల్, భగవండ్లు, కే.సుదర్శన్, ఎస్.సూర్యప్రకాష్, బి.శంకర్, ప్రభుత్వ కళాశాలల ప్రిన్సిపాల్ లు, లెక్చరర్లు, సబ్జెక్టు రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్కను కలిసిన మావల మండల అధ్యక్షుడు



**ఆదిలాబాద్, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)** మావల మండలంలోని నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ధర్మపురి చంద్రశేఖర్ జిల్లా ఇన్చార్జీ మంత్రి సీతక్కను కోరారు. మంగళవారం హైదరాబాద్లో మంత్రిని కలిసి ఇందిరమ్మ ఇళ్లు, రోడ్లు, పెన్షన్స్, తదితర వాటిపై వినతిపత్రం అందజేశారు. ఈ విషయాలపై మంత్రి సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే సమస్యల పరిష్కారానికి తీసేస్తామని హామీ ఇచ్చినట్లు చంద్రశేఖర్ తెలిపారు.

## దిలావర్పూర్లో చిరుత సంచారం

**దిలావర్పూర్, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)** నిర్మల్ జిల్లా దిలావర్పూర్ మండలంలో చిరుతపులి సంచారం కలకలం సృష్టించింది. మంగళవారం తెల్లవారుజామున మండలంలోని కాల్వ లక్ష్మీనర సింహస్వామి ఆలయం సమీపంలో నిర్మల్-భైంసా జాతీయ రహదారిపై వాహనదారులకు చిరుతపులి కనిపించింది. దీంతో తమ సెల్ఫోన్లలో చిరుతను బంధించారు. ప్రస్తుతం ఈ వీడియోలు సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతున్నాయి. చిరుత సంచారంతో సమీపంలోని గ్రామస్థులు భయాందోళనలకు గురవుతున్నారు.



## అసత్య ప్రచారాలు చేస్తే చర్యలు



**ముథోల్, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)** సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తే చర్యలు తప్పవని నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల హెచ్చరించారు. మంగళవారం తెల్లవారుజామున భైంసాలోని నాగదేవత ఆలయంలో గుర్తు తెలియని వ్యక్తులు హుండిని పెకిలించే క్రమంలో హుండి సమీపంలోని టైల్స్ పగిలిపోయాయని ఇంతకుమించి ఆలయంలో నష్టం జరగలేదన్నారు. సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్న అసత్య ప్రచారాలను నమ్మవద్దని ఎస్పీ కోరారు.

## జనవరి 3న బహిరంగ విచారణ

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్..**

**మంచిర్యాల, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)** షెడ్యూల్డ్ కులముల ఉప వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకసభ్య కమీషన్ ప్రతినిధి, తెలంగాణ రాష్ట్ర హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి డా.జస్టిస్ షమీమ్ అక్తర్ ఆధ్వర్యంలో జనవరి 3, 2025 రోజున ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో బహిరంగ విచారణ నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా (ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, కుమ్రంభీం ఆసిఫాబాద్) ప్రజల అభిప్రా యాలను బహిరంగ విచారణలో స్వీకరించడం జరుగుతుందని, జనవరి 3న ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జరుగనున్న బహిరంగ విచారణలో జిల్లాలోని అన్ని ఎస్సీ కులాల సంఘాల ప్రతినిధులు, ప్రజలు హాజరై తమ అమూల్యమైన అభిప్రాయాలు, వినతులు సమర్పించవచ్చని తెలిపారు.



## ప్రభుత్వ భూమిలో కట్టడాలు



**జన్నారం, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)** మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం సమీపంలోని సర్వేనెంబర్ 374లో కొంతమంది ప్రభుత్వ భూమిని కబ్జా చేశారని అధికారులు విచారణ జరిపి ఆ భూమిని స్వాధీనం చేసుకోవాలని, అలాగే కొత్తగా నిర్మాణం చేపట్టడానికి తవ్వకాలు జరుపుతున్నారని అంబేద్కర్ సంఘం మండల నాయకులు ప్రభాకర్ అన్నారు. మంగళవారం అంబేద్కర్ సంఘం నాయకులు తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ రామ్మోహన్ రావుకు వినతి పత్రం అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ తహసీల్దార్ కార్యాలయం వెనుక ఉన్న సర్వేనెంబర్ 374లో పూర్తి విస్తీర్ణం 5 ఎకరాల 8 గుంటల భూమి ఉండేదన్నారు. కానీ కొంతమంది కబ్జాదారులు ప్రభుత్వ భూమిని కబ్జా చేశారన్నారు. అంతే కాకుండా సోమవారం రాత్రి ఆ భూమిలో అక్రమంగా నిర్మాణాలు చేపట్టడానికి ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. అక్రమ తవ్వకాలను నిలిపి వేసి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని కోరారు. దీనిపై జిల్లా కలెక్టర్, ఆర్డీవో, హైడ్రా కమిషనర్కు వినతి పత్రం అందించనున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు కోడి హరీష్ కొప్పుల రాము మునగాల వెంకటేష్ దాసన్ల నవీన్, బొట్ల సంజీవ్ కండ్లెస్ శ్రావణ్, మునగాల అజయ్, శరత్ ఇందూరు ప్రభాకర్ పాల్గొన్నారు.

## రైతుల ఖాతాలలో 95 కోట్ల 24 లక్షల రూపాయలు జమ

**మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్**

**బెల్లంపల్లి, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)**



ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లాలో 317 వరి ధాన్యం కొనుగోలు ద్వారా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి 95 కోట్ల 24 లక్షల రూపాయల నగదు సంబంధిత రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ప్రతిపాదించిన 326 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఇప్పటి వరకు 317 కొనుగోలు కేంద్రాల ద్వారా 73 వేల 741 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా ఇందులో 23 వేల 982 మెట్రిక్ టన్నుల సన్న రకం ధాన్యం ఉందని, సంబంధిత 8 వేయి 169 మంది రైతుల ఖాతాలలో 95 కోట్ల 24 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 24 రైస్ మిల్లులకు సిఎంఆర్ అనుమతులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని 147 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు లక్ష్యం పూర్తి చేసి మూసి వేయడం జరిగిందన్నారు.

## చనిపోయిన సభ్యురాలి పేరిట లోన్ తీసుకున్న

# ఆర్పీ పై చర్యలు తీసుకోవాలి

**బెల్లంపల్లి, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)** డ్వాక్రా గూప్ సభ్యురాలి పేరుతో బ్యాంక్ లోన్ తీసుకున్న శ్రీ వీర హనుమాన్ (ఎస్ఎల్ఎఫ్) ఆర్పీ మారెల్లి రజితపై చర్యలు తీసుకోవాలని డ్వాక్రా గ్రూప్ మహిళలు డిమాండ్ చేశారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీ సాయిరాం గ్రూప్ సభ్యులు పి. మానస, బి.సరస్వతి మాట్లాడారు. 2019లో గ్రూప్ సభ్యురాలు బొడ్డు లక్ష్మి చనిపోగా ఆమె పేరున కోళ్ల కోసమని రజిత రూ. 60 వేల బ్యాంక్ లోన్ తీసుకున్నారని తెలిపారు. ఈ విషయాన్ని ప్రశ్నిస్తే తమ గ్రూప్కు మంజూరు కావాల్సిన రూ.10 లక్షల లోన్ రజిత మంజూరు కాకుండా అడ్డుపడుతున్నారని తెలిపారు. అంతే కాకుండా వాస్తవాలను ప్రశ్నించినందుకు తమపై ఆమె దాడి చేసేందుకు ప్రయత్నించినట్టు చెప్పారు. రజిత వల్ల తమకు ప్రాణహాని ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై ఇప్పటికే రామగుండం పోలీస్ కమిషనర్కు, జిల్లా కలెక్టర్కు, బెల్లంపల్లి ఆర్డీఓకు ఫిర్యాదు చేసినా ఎలాంటి న్యాయం జరగలేదన్నారు. తమకు గంగారాంనగర్ బస్తీలో ఎస్-ఎల్ఎఫ్ ఉండటంతో దూరాభారమవుతుందని వారు పేర్కొన్నారు. కొత్త ఎస్ ఎల్ ఎఫ్ ఏర్పాటు చేయాలని 40 మంది సభ్యుల సంతకాలతో అధికారులకు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. కొత్త ఎస్ఎల్ఎఫ్ ఏర్పాటుకు కూడా రజిత ఆటంకాలు కల్పిస్తుందన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి చనిపోయిన సభ్యురాలి పేరలోన్ తీసుకున్న ఆర్పి రజితపై విచారణ జరిపించి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కొత్త ఎస్ఎల్ఎఫ్ను అధికారులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో గ్రూప్ మహిళలు శ్రావణి, ఎం.లీలావతి, శభాన పాల్గొన్నారు.



# డెబ్మల్ రాజుల్ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా

## ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్







**ఉట్నూర్, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)**
ఆదివాసీల ఆరాధ్య దైవం డెబ్మల్ రాజుల్ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. మంగళవారం ఉట్నూరు మండలంలోని నర్సపూర్-(జే) గ్రామంలోని డెబ్మల్ ఆలయంలో పుష్యమాసాన్ని పురస్కరించు కొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఆదివాసి గిరిజనులకు పుష్యమాసం అత్యంత పవిత్రమైనదని పేర్కొన్నారు. డెబ్మల్ రాజుల్ ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ఆలయ ప్రాంగణంలో షెడ్డు, సోలార్ లైట్లను, తాగునీటి కోసం బోర్ ఏర్పాటు చేస్తామన్నారు. గ్రామంలో రోడ్డు, డ్రైనేజీ సౌకర్యం కల్పించడానికి చర్యలు చేపడతామన్నారు. అటవీ శాఖ అధికారులతో మాట్లాడి వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆదివాసీల సంస్కృతి సంప్రదాయాలు గొప్పవని, ప్రతి ఒక్కరూ తమ సంస్కృతి సంప్రదాయాలు భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నర్సపూర్ (జే) గ్రామ పటేల్ ఆత్రం కిషన్, ఆడగూడ గ్రామ పటేల్ అడ జంగు,మాజీ సర్పంచ్ కళావతి విశ్వనాథ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు లింగంపల్లి చంద్రయ్య, టీపిసిసి సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ మొహమ్మద్ మోబిన్, దంతనపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మొహమ్మద్ షరీఫ్, పంచాయతీ సెక్రటరీ కేతన్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు మథిన్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు న్యూ ఇయర్ శుభాకాంక్షలు

### ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా..

**ఆదిలాబాద్, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)**
నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ రాజర్షి షా జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. 2025వ సంవత్సరం ప్రతి ఒక్కరికి శుభాలను చేకూర్చాలని, ప్రతి కుటుంబం ఆనందం తో గడపాలని, జిల్లా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని అభిలషించారు. నూతన సంవత్సరంలో సరికొత్త ఆలోచనలు, ఆశయాలు, ఆకాంక్షలతో ముందుకు సాగాలని మరింత పట్టుదల, కృషితో తో విజయాలను కైవసం చేసుకోవాలని ,నూతన సంవత్సరం ప్రతి ఒక్కరికి గెలుపునందించే సంవత్సరం కావాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సరం సందర్భంగా జనవరి 1వ తేదీన ఉదయం 10.00 గంటల నుండి 12.00 గంటల వరకు తనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు అధికారులు, తదితరులు బొకేలు, పుష్ప గుచ్చాలకు బదులు పేద విద్యార్థులకు ఉపయోగపడేలా నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, ఇతర సామగ్రి ఇవ్వాలని, వాటిని త్వరలో విద్యార్థులకు పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

## అయ్యప్ప స్వాములకు బిక్ష



**కాగజ్‌నగర్, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)**
కాగజ్‌నగర్ పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్యాన్నదాన వితరణలో భాగంగా మంగళవారం పోతురాజుల రాజయ్య బానక్క గార్ల ఆధ్వర్యంలో నిర్వహించిన బిక్ష కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్ - డాక్టర్ అనిత దంపతులు పాల్గొని పడి సమర్పించి స్వాములకు బిక్ష వితరణ చేశారు. అనంతరం స్వాములు బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్ ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ముథోల్‌లో దొంగల బీభత్సం

**ముథోల్, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రంలో మధ్యాహ్నం దొంగలు బీభత్సం సృష్టించారు. మంగళవారం సాయి మాధవ్‌నగర్‌లో గుర్తు తెలియని వ్యక్తులు పట్టపగలే దోపిడీకి పాల్పడ్డారు. అదే గ్రామానికి చెందిన అంగన్‌వాడీ ఉద్యోగి అమృత అనే మహిళ ఇంట్లో చోరీ చేశారు. ఇంట్లో కుటుంబ సభ్యులు లేని సమయం చూసి చోరీకి పాల్పడినట్లు బాధితులు చెబుతున్నారు. 4 తులాల బంగారం, 50 తులాల వెండి, రూ.40 వేలు చోరీకి గురైనట్లు బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ముథోల్ ఎస్సై సంజీవ్ కుమార్ బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## జూనియర్ అసిస్టెంట్ పోస్టింగ్ ఆర్డర్స్ అందజేత



**ఆదిలాబాద్, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)**
టీజీపీఎస్సీ ద్వారా పరీక్షా రాసి జూనియర్ అసిస్టెంట్ గా ఎంపికైన 18 మంత్రి అభ్యర్థులకు మంగళవారం ఆదిలాబాద్ కలెక్టరేట్లో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖలో వారికి జూనియర్ అసిస్టెంట్ గా జిల్లా కలెక్టర్ రాజర్షిషా పోస్టింగ్ ఆర్డర్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, కలెక్టరేట్ పరిపాలనాధికారి బి. రాంరెడ్డి, సిబ్బంది శ్రీధర్, సౌజన్య, అభ్యర్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు న్యాయం



### కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ముఖాడే ఉత్తం

**ఇంద్రవెల్లి, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)**
కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు న్యాయం జరుగుతుందని, అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముఖాడే ఉత్తం అన్నారు. మంగళవారం ఇంద్రవెల్లి మండలంలోని భీంనగర్, వడ్డెర కాలనీల్లో నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పేదల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. పేద కుటుంబాల సొంతింటి కలలు నేరవేరనున్నాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికీ పాటు పడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండీ జహీర్, మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు సోన్ కాంబ్లే లక్ష్మి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు సోన్ కాంబ్లే జితేందర్, సుమన్ బాయి, మారుతీ, మాజీ సర్పంచ్ సుంకటరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు దూదిరాం, నాగోరావ్, శ్రీకాంత్, ఆచపత్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్‌లో ఉద్యోగుల రాస్తారోకో



**ఆదిలాబాద్, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)**
సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించే వరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామని ఆ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి రవీందర్ స్పష్టం చేశారు. ప్రభుత్వం చర్చల సందర్భంగా ఆర్థిక అంశాలపై స్పష్టత ఇవ్వకుండా కమిటీలు వేస్తామని చెప్పడం విచారకరమన్నారు. కలెక్టరేట్ ఎదుట కొనసాగుతున్న ఉద్యోగుల సమ్మె మంగళవారం 22వ రోజుకు చేరుకుంది. ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఉద్యోగులు కలెక్టర్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ.. సీఎం నాడు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాల్సిందేనని డిమాండ్ చేశారు. తాము కోరుతున్నది గొంతెమ్మ కోరికలు కావని, 22 రోజులుగా శాంతియుత సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. సంఘం జిల్లా అధ్యక్షురాలు ప్రియాంక, ప్రధాన కార్యదర్శి ధరమ్ సింగ్ పాల్గొన్నారు.

### ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్

## క్యాలెండర్ ఆవిష్కరణ



**ఆదిలాబాద్, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ స్టేట్ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ నూతన సంవత్సర 2025 క్యాలెండర్ ను ప్రెసిడెంట్ మమ్మద్ రియాజ్‌తో కలిసి మాజీ మంత్రి జోగురామన్న ఆవిష్కరించారు. మంగళవారం ఆయన నివాసంలో ఆవిష్కరించి జిల్లా ప్రజలకు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పార్టీ కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. 2024 స్వస్తి చెప్తూ 2025 కు స్వాగతం చెబుతున్నామని ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ న్యూ ఇయర్ వేడుకలను ఆనందంగా జరుపుకుంటూ, 2025 ప్రతి ఒక్కరికి మంచి జరగాలని దేవుని కోరుతున్నామన్నారు. న్యూ ఇయర్ వేడుకలలో ఎలాంటి ఆపాశృతికి తావివ్వకుండా ఆనందంగా జరుపుకోవాలని కోరారు.

## నిర్మల్ జిల్లాలో నేటి నుంచి 30 పోలీస్ యాక్ట్ అమలు

**నిర్మల్, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లాలో శాంతి భద్రతల దృష్ట్యా జనవరి 1 నుంచి 31 వరకు 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటుందని మంగళవారం జిల్లా ఎస్పీ జానకీషర్మిల ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా పోలీసు ఉన్నతాధికారుల అనుమతి లేకుండా పబ్లిక్ సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, ర్యాలీలు చేపట్టకూడదని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య

**భైంసా, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)**
అనాగోగ్యంతో బాధపడుతూ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మంగళవారం భైంసా మండలంలో చోటు చేసుకుంది. ఎస్ఐ మాలిక్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని బడ్గాం గ్రామానికి చెందిన బోస్లే బాలాజీ కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రులు తిరిగిన తగ్గకపోవడంతో జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతుని భార్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు కఠిన చర్యలు



- ఇసుక డంప్‌ల వద్ద సీసీ కెమెరాల ఏర్పాటు
- చెక్‌పోస్టుల వద్ద నిరంతర తనిఖీలు..
- ఇసుక రీచ్‌ల నుంచి ఇష్టారీతిన తరలింపు
- పరిమితికి మించి ఇసుక తరలిస్తే కఠిన చర్యలు
- విలేకరుల సమావేశంలో కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో ఇసుక అక్రమ రవాణా నియంత్రణపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇప్పటి వరకు ఇసుక డంప్ నుండి మాత్రమే ఇసుక తీయడం జరుగుతుందని, ఈ డంప్ సి.సి. కెమెరాల పర్యవేక్షణలో ఉంటుందని, చెక్ పోస్టుల ద్వారా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సంవత్సరం చింతపల్లి వేబ్రిడ్జ్ నుండి 328 ట్రిప్పులలో 1 వేయి 312 మెట్రిక్ టన్నుల ఇసుకను 47 వేల 468 రూపాయలకు విక్రయించడం జరిగిందని, కొల్లూర్ వద్ద ఉన్న 3 వేబ్రిడ్జ్ నుండి 78 ట్రిప్పులలో సుమారు 2 వేల 340 మెట్రిక్ టన్నుల ఇసుకను 8 లక్షల 77 వేల 500 రూపాయలకు విక్రయించడం జరిగిందని, ఒక టిప్పులో దాదాపు 30 మెట్రిక్ టన్నుల ఇసుక ఉంటుందని, అంతకు మించి ఉన్నట్లయితే అన్లోడింగ్ చేయడం జరుగుతుందని, ఒక కిలో ఇసుక కూడా నిబంధనలకు మించి లోడింగ్ చేయడం జరగలేదని తెలిపారు. ఓవర్ లోడ్‌తో ఇసుక తరలిస్తున్న అంశంలో 2023 సంవత్సరంలో 32 కేసులు నమోదు చేసి 10 లక్షల 77 వేల 120 రూపాయలు, 2024 సంవత్సరంలో 4 కేసులు నమోదు చేసి 2 లక్షల 12 వేల 360 రూపాయలు జరిమానా రుసుము వసూలు చేయడం జరిగిందని తెలిపారు. ఒక లారీ పట్టుబడినట్లయితే 1 లక్ష రూపాయలు, ట్రాక్టర్ అయితే 25 వేల రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. 2023 సంవత్సరంలో 139 ట్రిప్పులలో తరలిస్తున్న 556 మెట్రిక్ టన్నుల ఇసుకను సీజ్ చేసి 16 వేల 680 రూపాయలు, 2024 సంవత్సరంలో 686 ట్రిప్పులలో తరలిస్తున్న 2 వేల 744 మెట్రిక్ టన్నుల ఇసుకను సీజ్ చేసి 74 వేల 88 రూపాయలు జరిమానా వసూలు చేయడం జరిగిందని తెలిపారు. ఇసుక డంప్, తరలింపు, వివరాల నమోదు వంటి అన్ని అంశాలు పారదర్శకంగా జరుగుతున్నాయని, ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులకు ఇసుకను నిబంధనలకు లోబడి తరలించడం జరుగుతుందని తెలిపారు. ఇసుక అక్రమ రవాణా నియంత్రణపై సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఎక్కడైనా ఇసుక అక్రమంగా తరలించినట్లయితే తెలిస్తే సంబంధిత అధికారులకు వెంటనే సమాచారం అందించవచ్చని, తక్షణమే చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలోని హాజీపూర్ మండలం ముల్కల్ల, చెన్నూర్ మడలం అక్కెపల్లి, నెన్నెల మండలం ఖర్జి ప్రాంతాలలో ఏర్పాటు చేసిన ఇసుక రీచ్ల ద్వారా జిల్లాలోని స్థానిక అవసరాలకు ఇసుకను వినియోగించడం జరుగుతుందని తెలిపారు. వార్తాపత్రికలు, న్యూస్ ఛానళ్ళలో ఇసుక అక్రమ రవాణాపై వివిధ కోణాలలో వార్తలు వస్తున్నాయని, ఈ అంశంపై నిజ నిర్ధారణ చేసుకొని, పూర్తి ఆధారాలతో వార్తలు ప్రచురిం చాలని, ప్రసారం చేయాలన్నారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ నిర్మాణానికి నిధులు మంజూరు



**ముథోల్, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)**

ముథోల్ మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో డ్రైనేజీ నిర్మాణం కొరకు 2లక్షల రూపాయలు నిధులు మంజూరు జరిగినట్లు కాంగ్రెస్ పార్టీ ముథోల్ మండల అధ్యక్షులు రావుల గంగారెడ్డి తెలిపారు. ఈ గ్రామానికి నిధులు మంజూరు చేసిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్కకు, ముథోల్ ఇన్‌చార్జీ బోస్లే నారాయణ్ రావు పటేల్‌కు వెంకటాపూర్ గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగరం మహిరాజ్, లంబాడే సాయినాథ్, పోశెట్టి, గంగాధర్, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## రజాకార్లతో పోరాటం చేసిన..
## యోధురాలిని సన్మానించిన ఎమ్మెల్యే

**ఆసిఫాబాద్, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)**

రజాకార్లతో పోరాటం చేసిన యోధురాలు, శతాధిక వృద్ధురాలు జలగం రాధమ్మను కోదాడలోని తన నివాసంలో మంగళవారంఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు సన్మానించారు. ఈ సందర్భంగా ఆ సమయంలో రజాకార్లతో ఆమె చేసిన పోరాట వివ రాలను అడిగి తెలుసుకున్నారు. రజాకార్లు చేసిన అరా చకాలను, అఘాయిత్యాలను, వారిపై పోరాటాలను ఆమె తెలిపారు.



# విద్యార్థులు ట్రాఫిక్ రూల్స్‌ను విధిగా పాటించాలి





## నిర్మల్ అడిషనల్ ఎస్పీ ఉపేంద్ర రెడ్డి

**నిర్మల్, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)**

విద్యార్థులు విధిగా ట్రాఫిక్ రూల్స్‌ను పాటించి తమను తాము రక్షించుకోవడంతో పాటు ఇతరులను రక్షించాలని నిర్మల్ ఏఎస్పీ ఉపేందర్ రెడ్డి తెలిపారు. మంగళవారం విజయ హైస్కూల్ విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్‌పైఅవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ రూల్స్ ను తప్పకుండా పాటించాలని, హెల్మెట్ ధరించాలని తెలిపారు. ట్రాఫిక్ రూల్స్ పాటించకుండా డ్రైవింగ్ చేసేవారు ప్రమాదాలకు ఎలా గురి అవుతున్నారో వివరించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలను నడిపించవద్దని సూచించారు. పాఠశాల కార్యదర్శి అయ్యన్న గారి భూమయ్య మాట్లాడుతూ ఏఎస్పీ చెప్పిన టువంటి ట్రాఫిక్ రూల్స్ అందరూ పాటించాలని, పాటించకుండా ఉండడం వల్ల జరిగే ప్రమాదాల గురించి వివరించారు. పాఠశాల కరస్పాండెంట్ నాగభూషణం, కోశాధికారి సుధాకర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ విజయలక్ష్మి, ప్రిన్సిపాల్ మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### అతిరుద్రం విశ్వశాంతి మహాయాగం
## ఆదిలాబాద్‌లో నిర్వహించడం గొప్ప విషయం

**ఆదిలాబాద్, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)**

పట్టణంలోని డైట్ కళాశాల మైదానంలో జరుగుతున్న శ్రీ కృష్ణ కాలచక్రం అతిరుద్రం విశ్వశాంతి మహా యాగాన్ని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి మంగళవారం దర్శించుకున్నారు. యాగం నిర్వహిస్తున్న స్వామీజీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామిని కలిసి వారి దివ్య ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం అక్కడ నిర్వహిస్తున్న యాగశాల, యజ్ఞశాల, గోశాల, కల్యాణ మండపాన్ని దర్శించుకుని పూజలు చేసారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఏంతో మహిమన్వితమైన ఇంతటి గొప్ప యాగం ఆదిలాబాద్‌లో జరగడం ఇక్కడి ప్రజల అదృష్టమని అన్నారు. ప్రతీ రోజు ఎన్నో పూజది కార్యక్రమాలు, దేవతల కల్యాణలు జరిపిస్తున్న స్వామి కృష్ణ చైత్యన్య స్వామి వారి సంకల్పం ఏంతో గొప్పదని అన్నారు. నిత్యం వేలాది భక్తులు పూజది కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని, ఇంతటి విశిష్టమైన యాగం లో ప్రతీ ఒక్కరు పాల్గొని తరించాలని కోరారు.



## తహసీల్దార్ పదవీ విరమణ

**కుభీర్, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రమైన కుభీర్ తహసీల్దార్ కార్యాలయంలో ముంజం సోము తహసీల్దార్‌గా విధులు నిర్వహించి మంగళవారం పదవీ విరమణ పొందడంతో వారికి భైంసా రెవెన్యూ డివిజన్ అధికారి కోమల్ రెడ్డి కార్యక్రమానికి హాజరై పదవి విరమణ పొందిన ముంజం సోము సన్మాంచారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలో ఉన్న అన్ని మండల తహసీల్దార్లు , మండల నాయకులు హాజరై మాట్లాడారు. మండలంలో గత కొన్ని రోజుల నుంచి విధులు నిర్వహించిన తహసీల్దార్ ప్రజలకు, రైతులకు అందుబాటులో ఉండి వారికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూశారు. కార్యక్రమంలో ముథోల్ తహసీల్దార్ శ్రీకాంత్, నవీపేట్ తహసీల్దార్ వెంకట రమణ, లోకేశ్వరం తహసీల్దార్ మోతిరం, కుబీర్ ఎస్ ఐ రవీందర్ కార్యదర్శి అశోక్ ఎంపీడీఓ నవనీత్ కుమార్ స్థానిక నాయకుల గులాబ నాయక్ వంద్నామ్ నగేష్ ఏశాల దత్తాత్రి రాఘురామ్ పటేల్ మల్లయ్య మండల తహసీల్దార్ లు రెవెన్యూ సిబ్బంది ఆయా గ్రామాల ప్రజలు తదితరులు ఉన్నారు.



# నేరాల కట్టడికి పోలీసులు కృషి చేయాలి

**బెల్లంపల్లి, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)**

విధుల్లో అప్రమత్తంగా ఉంటూ నేరాల కట్టడికి పోలీసులు కృషి చేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం ఏసీపీ కార్యాలయాన్ని సందర్శించారు. సీపీకి ఏసీపీ రవికుమార్ మొక్కను అందజేసి స్వాగతం పలికారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం కార్యాలయంలోని రికార్డులను పరిశీలించి కేసుల ప్రస్తుత స్థితిగతులను తెలుసుకున్నారు. పెండింగ్ కేసుల రికార్డులను పరిశీలించారు. సీపీ మాట్లాడుతూ శాంతిభద్రతల విషయంలో పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించరాదన్నారు. నేరం జరిగిన వెంటనే వేగంగా స్పందించాలని సూచించారు. నేరాల నియంత్రణకు విజుబుల్ పోలీసింగ్, నిరంతర పెట్రోలింగ్, ఆకస్మిక వాహనాల తనిఖీలు నిర్వహించాలన్నారు.డీసీపీ భాస్కర్, టౌన్ ఇన్స్పెక్టర్ దేవయ్య, రూరల్ సీఐ అఫ్జలుద్దీన్, తాండూర్, మందమర్రి సీఐలు కుమారస్వామి, శశిధర్‌రెడ్డి పాల్గొన్నారు.



# జిల్లాలో కేజీబీవీ పాఠశాలల సందర్శనల పరంపర







## రంగంలోకి దిగిన జిల్లా సెక్టోరల్ అధికారులు

**నిర్మల్, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)**

సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరవధిక సమ్మె కొనసాగుతున్న దృష్ట్యా జిల్లాలో కేజీబీవీ పాఠశాలల తనిఖీలను ముమ్మరం చేశారు. సోమవారం తూర్పు ప్రాంతంలో జిల్లా విద్యా శాఖ అధికారి పి. రామారావు ఆకస్మిక సందర్శనలతో హడలెత్తించిన విషయము తెలిసిందే .ఆయన సందర్శనలు ఆధ్యాంతం కేజీబీవీ పాఠశాలల్లో కొనసాగింది.తూర్పు ప్రాంతంలోని నర్సాపూర్( జి) మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల సందర్శనతో ఆయన పర్యటన మొదలుపెట్టి కుంటాల మండల కేంద్రంలోని కేజీబీవీ చివరగా కుబీర్ మండలంలోని కేజీబీవీ పాఠశాలల సందర్శనలతో పర్యటనను ముగించారు.పర్యటన క్రమంలో గమనించిన పలు అంశాలపై సంబంధిత మండల విద్యాధికారులతో పాటు, కేజీబీవీ పాఠశాలల ప్రత్యామ్నాయ సెక్టోరల్ అధికారులు, ప్రత్యామ్నాయ ఉపాధ్యాయులతో చర్చించి పలు సూచనలు, సలహాలు జారీచేసి వచ్చారు.అంతేకాకుండా నర్సాపూర్ (జి) మండల విద్యాధికారి కిషన్ రావుకు ఏకంగా షోకాజ్ నోటీసును జరిచేయడంతో ఆయన పర్యటన ముగించుకున్నారు. కాగా సందర్శనల కొనసాగింపులో భాగంగా మంగళవారం జిల్లా సెక్టోరల్ అధికారులు సిద్ధ పద్మ, సలోమి కరుణ తూర్పు ప్రాంతంలోని లక్ష్మణ చందా, పెంబి, దస్తురాబాద్ మండలాల్లోని కేజీబీవీ పాఠశాలలను తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా సెక్టోరల్ అధికారులు గమనించిన లోటుపాట్లను ఎక్కడికక్కడ సిబ్బందితో చర్చించి తగు చర్యలకు పురమాయించారు. విద్యార్థినీలకు సమయానికి చక్కటి భోజనం వడ్డిస్తూ వారి చదువుకు ఎలాంటి అవరోధాలు ఏర్పడకుండా అన్ని చర్యలు చేపట్టాలని సూచించారు .అవసరమైతే పోలీసులను కూడా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అక్కడక్కడ జిల్లాలో కలుషిత ఆహారం అంటూ వార్తలు వస్తున్నా నేపథ్యంలో వంట చేసే సిబ్బంది తగు జాగ్రత్తలతో భోజనం తయారు చేసి వడ్డించాలని కోరారు. వంట చేసే సమయంలో తాజా కూరగాయలను మాత్రమే వినియోగించాలని, కాలం చెల్లిన నూనె, కారం, ఉప్పువంటి ఉపయోగించవద్దన్నారు. ఎలాంటి అలసత్వం ప్రదర్శించిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.వీరి తని ఖీల కార్యక్రమంలో ఆయా మండల విద్యాధికారులు, ప్రత్యామ్నాయ ఉపాధ్యాయులు బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

### చట్టవ్యతిరేక చర్యలకు

# పాల్పడితే సహించేది లేదు

### రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్



**మందమర్రి, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)**

చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు ఉంటాయని రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ హెచ్చరించారు. మంగళవారం మందమర్రి పోలీస్‌స్టేషన్‌ను సందర్శించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. సీఐ శశిధర్‌రెడ్డి, ఎస్ఐ రాజశేఖర్‌లు పూల మొక్కలను అందజేసి స్వాగతం పలికారు. సిబ్బంది వివరాలు, సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. సీపీ మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల పోలీసు శాఖ అప్రమత్తంగా ఉందని, ప్రజలు మెసేజ్‌లను ఓపెన్ చేయవద్దన్నారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ప్రతీ దరఖాస్తును పిటీషన్ మేనేజ్‌మెంట్‌లో నమోదు చేసి రశీదు ఇవ్వాలని సూచించారు. ప్రజలకు జవాబుదారిగా పనిచేయడమే పోలీసులు విధి అని గుర్తుంచుకోవాలన్నారు. రౌడీషీటర్లపై, ట్రబుల్ మ్యాంగర్స్‌పై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. ఫిర్యాదుదారుల పట్ల మర్యాదగా ప్రవర్తించాన్నారు. గంజాయి, మత్తు పదార్థాల రవాణా, విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. డయల్ 100 ఫిర్యాదులపై వేగంగా స్పందించాలని సూచించారు. సీపీ, డీసీపీలు పోలీస్‌స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. డీసీపీ భాస్కర్, బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, రామకృష్ణపూర్, కాసిపేట, దేవాపూర్ ఎస్ఐలు పాల్గొన్నారు.

## నాణ్యమైన భోజనం అందించాలి

**గుడిహత్నూర్, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)**

మండలంలోని తోషం ఆశ్రమ పాఠశాలను ఎంపీడీవో మొహమ్మద్ అబ్దుల్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా వంటగదిని పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరమ్ డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ మొహమ్మద్ షహీద్, పాఠశాల సిబ్బంది, తదితరులు ఉన్నారు.



## తలమడుగు మండలంలో ఆవుపై చిరుత దాడి



**తలమడుగు, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)**

తలమడుగు మండలంలో చిరుత పులి, పెద్దపులి సంచారంతో రైతులు, వ్యవసాయ కూలీలు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని బరంపూర్ గ్రామానికి చెందిన ముడుపు కేదారేశ్వర రెడ్డి ఆవు మేత కోసం నందిగామ శివారు ప్రాంతంలోని అడవిలోకి వెళ్లగా దానిపై చిరుత పులి దాడి చేసింది. అది గమనించిన పశువుల కాపరి బయపడి గ్రామానికి వచ్చి విషయం చెప్పాడు. కాగా చిరుత పులి దాడి చేసిన ఆవు మృతి చెందింది. ఆవు విలువ దాదాపు 40 వేల వరకు ఉంటుందని రైతు తెలిపారు. ఈ విషయమై అటు అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వగా సంఘటనా స్థలాన్ని ఎఫ్ఆర్ఓ పుదలిక్, ఎఫ్ఎస్ఓలు సయ్యద్ ఇమ్రాన్, రవీందర్, బీట్ ఆఫీసర్ హారిక, విశ్వజీత్, ప్రశాంత్, శివ, చరణ్ తదితరులు పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కాగా ఇటీవల మండలంలోని డోర్లి శివారు ప్రాంతంలో పెద్దపుల్లి సంచరించినట్లు రైతులు తెలిపారు. అదే విధంగా కుచలాపూర్ శివారు ప్రాంతంలో చిరుత పులి సంచరించినట్లు, పలువురు రైతులకు చెందిన పశువులను హతమార్చినట్లు గ్రామస్తులు తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాల్లో చిరుతపులి, పెద్ద పులులు, ఎలుగుబంట్లు సంచరించడంతో రైతులు వ్యవసాయ పనులకు వెళ్లేందుకు జంకుతున్నారు. పులుల భయంతో కొంతమంది రైతుల వ్యవసాయ భూముల్లో పత్తి ఏరడానికి కూడా కూలీలు రావడంలేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అడవీ శాఖ అధికారులు స్పందించి రక్షణ కల్పించాలని కోరుతున్నారు.

# నాగదేవత ఆలయంలో చోరీ



**భైంసా, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)**

పట్టణ శివారులోని భోకర్ రోడ్డులోని నాగదేవత ఆలయంలో మంగళవారం ఉదయం గుర్తుతెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. ఆలయంలో దేవత విగ్రహం తోపాటు హుండీ చిందరవందరగా ఉండడం, టైల్స్ పగిలి ఉండడం గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారమి చ్చారు. దీంతో పట్టణ సీఐ గోపినాథ్ సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం క్లూస్‌ఓం, డాగ్ స్క్వాడ్ బృందాలతో ఆధారాలు సేకరించారు. విషయం తెలుసు కున్న హిందూ సంఘాల నాయకులు పలువురు ఆలయానికి చేరుకుని పరిశీలించారు. దుండగులను గుర్తించి చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. కాగా, ఆలయంలో పగిలిన టైల్స్ మరమ్మతుకు ఇసుక, టైల్స్ తీసుకురాగా, పలువురు హిందూ సంఘాల నాయకులు అడ్డుకున్నారు. దుండగులను అదుపులోకి తీసుకున్న తర్వాతే చేపట్టాలని కోరారు.

**దుండగులను కఠినంగా శిక్షించాలి...**

ఆలయంలో హుండీ పగులగొట్టిన దుండగులను వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలని ఎమ్మెల్యే పి. రామారావు పటేల్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆలయంలో చోరీ ఘటన విషయం తెలుసుకుని వెంటనే స్పందించారు. హిందూ దేవాలయాల్లో ఇటీవల ఇలాంటి ఘటనలు పెరుగుతున్నాయని, పోలీసులు సమగ్ర విచారణ జరపాలని పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసు కోవాలన్నారు. ఈ విషయమై ఎస్పీ జానకీ షర్మిలతో మాట్లాడినట్లు పేర్కొన్నారు.

**అదుపులో ఇద్దరు అనుమానితులు : ఏఎస్పీ అవినాష్..**

ఆలయంలో చోరీ ఘటనకు సంబంధించి కేసు నమోదైనట్లు ఏఎస్పీ అవినాష్కుమార్ తెలిపారు. ఇప్పటికే ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు పేర్కొన్నారు. హుండీ పగుల గొట్టే క్రమంలో ఆలయ ఆవరణలో టైల్స్ పగిలి ఉంటాయన్నారు. ఎలాంటి పుకార్లు నమ్మవద్దని ప్రజలకు సూచించారు.

### ఆదిలాబాద్ ఎస్పీకి ఫొటో

## బహుకరించిన లింగంపల్లి




**ఆదిలాబాద్, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ జిల్లా అంటే అడవుల జిల్లా జిల్లా అందాలు చూడాలంటే రెండు కళ్ళు చాలవు. జిల్లాలోని తలమడుగు మండలం కోసాయి ఆదివాసీ గూడెం దట్టమైన అడవుల్లో దాగి ఉన్న చిత్రంను జిల్లాకు చెందిన వైల్డ్ లైఫ్ ఫొటోగ్రాఫర్ లింగంపల్లి కృష్ణ మంగళవారం జిల్లా ఎస్పీకి నూతన సంవత్సర కానుకగా అందజేశారు. ఫొటోను చూసిన ఎస్పీ గౌస్ ఆలం ఈ ప్రదేశం ఎక్కడిది అని చాలా బాగా ఫొటోను చిత్రించారు అని కృష్ణను అభినందించారు. ఈ సందర్భంగా కృష్ణ జిల్లాలో నెలకొన్న ప్రకృతి రమణీయత అందాలను కొద్దిసేపు ఎస్పీ గౌస్ ఆలంతో ముచ్చటించారు.

## ప్రయాణికుల సౌకర్యార్థం ఆదిలాబాద్ ఆర్టీసీ సేవలు



**ఆదిలాబాద్, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)**

ప్రయాణికులకు సురక్షితమైన ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తున్నామని ఆదిలాబాద్ ఆర్టీసీ ఆర్ఎం సోలోమాన్ తెలిపారు. ఏడాదివ్యాప్తంగా పలు నూతన పథకాలను ప్రవేశపెట్టామన్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం గమ్యం యాప్, కార్గో సేవలు, మహిళలకు మహాలక్ష్మి పథకం అమలు చేసినట్లు చెప్పారు. ఈ ఏడాదిలో బస్సు సర్వీసులో సంఖ్య ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పెరిగిందన్నారు. రోడ్డు భద్రతపై విస్తృతంగా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో ప్రయాణికుల సౌకర్యార్థం మరిన్ని నూతన పథకాలను ప్రవేశపెట్టనున్నట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ప్రయాణికుల రక్షణే ఆర్టీసీ ధ్యేయమన్నారు.

- బెజ్జూర్ మండలంలో అతివేగానికి ఇద్దరు బలి
- దండేపల్లి మండలంలో బైక్ అదపుతప్పి ఇద్దరు..
- ఇప్పలగూడ సమీపంలో అదుపుతప్పిన బైక్
- అక్కడికక్కడే ఇద్దరు దుర్మరణం
- మరొకరి పరిస్థితి విషమం
- ఇద్దరి గాయాలు
- నూతన సంవత్సరం వేడుకల్లో విషాదం

# న్యూ ఇయర్ వేడుకల్లో విషాదం





**బెజ్జూర్, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)**

అతివేగం, నిర్లక్ష్యం ఇద్దరి ప్రాణాలను బలి తీసుకుంది. ముగ్గురు స్నేహితులు బైక్‌పై వస్తుండగా మండలంలోని ఇప్పలగూడ గ్రామ సమీపంలో అదుపుతప్పింది. ఈ ఘటనలో ఒకరు, మృతిచెందగా, మరో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి.. చింతలమానేపల్లి మండలం దింద గ్రామానికి చెందిన మెస్రం సాయి, ఇప్పలగూడకు చెందిన నైతం అజయ్, మొగవెల్లికి చెందిన ఆత్రం షణ్ముఖ ముగ్గురు స్నేహితులు. వీరందరూ కలిసి మంగళవారం రాత్రి అతివేగంతో బైక్‌పై మండలంలోని ఇప్పలగుడకు వస్తున్నారు. ఈ క్రమంలో బైక్ అదుపుతప్పి కిందపడ్డారు. ఈ ప్రమాదంలో మెస్రం సాయి, నైతం అజయ్ మృతిచెందారు. సాయి సంఘటన స్థలంలోనే మృతి చెందగా, అజయ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు. తీవ్రగాయాలైన ఆత్రం షణ్ముఖ పరిస్థితి విషమించడంతో కాగజ్‌నగర్ ఆస్పత్రికి తరలించారు. ప్రమాద విషయం తెలుసుకున్న బెజ్జూర్ ఎస్సై ప్రవీణ్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు.

## న్యూ ఇయర్ వేడుకలో విషాదం..

**దండేపల్లి, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)**

నూతన సంవత్సర వేడుకల్లో విషాదం నెలకొంది. స్నేహితులతో కలిసి దావత్ చేసుకొని తిరిగి వస్తుండగా బైక్ అదుపు తప్పి కాల్వలో పడిన సంఘటనలో మంగళవారం రాత్రి ఇద్దరు యువకులు మృతి చెందారు. మండల కేంద్రానికి చెందిన మంద రాజు (35), జిల్లాపెల్లి పవన్‌కళ్యాణ్(25) లు బైక్‌పై దండేపల్లి శివారులో అటవీ ప్రాంతంలో న్యూ ఇయర్ పార్టీ చేసుకున్నారు. అనంతరం బైక్‌పై ఇంటికి వస్తుండగా కస్తూర్బా విద్యాలయం సమీపంలోని కడెం ప్రధాన కాలువ పక్కన గల 28వ డిస్ట్రిబ్యూటరీ కాలువలో ప్రమాదశాత్తు బైక్‌తో సహా పడ్డారు. వారితో వస్తున్న మిగితా స్నేహతులు గమనించి కాలువలో వారిని బయటకు తీసి 108 అంబులెన్స్‌లో లక్షెట్టిపేట ఆసుపత్రికి తరలించారు. చికిత్స అందించేలోపు ఇద్దరు మృతి చెందినట్లు వైద్యులు పేర్కొన్నారు. జిల్లాపెల్లి పవన్ కళ్యాన్ ఇటీవల ప్రేమ పెళ్లి చేసుకున్నాడు. మంద రాజుకు భార్య మృతి చెందగా 8ఏళ్లు పాప ఉంది.









## రైతు వేదికలో చోరీ..

**బెజ్జూర్, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)**

మండలంలోని వుట్‌సారంగపల్లి రైతు వేదికలో సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడినట్లు ఐకేపీసీసీ తిరుప తహసీల్దార్, పోలీసులకు మంగళవారం ఫిర్యాదు చేశారు. ఈ రైతు వేదికలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నిర్వహిస్తుండగా, 507 గన్ని బ్యాగులు ఉండగా 127 బ్యాగులను గుర్తు తెలియని వ్యక్తులు తలుపులను పగులగొట్టి దొంగిలించినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. చోరీకి పాల్పడిన వ్యక్తులపై కఠినంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## చోరీ చేసిన వ్యక్తికి రెండేళ్ల జైలు..

**మంచిర్యాల, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)**

ఆలయంలో చోరీ చేసిన వ్యక్తికి రెండేళ్ల జైలుశిక్ష విధిస్తూ జూనియర్ సివిల్ జడ్జి, ఫస్ట్ క్లాస్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కె.నిరోష మంగళవారం తీర్పునిచ్చారు. సీఐ ప్రమోద్ రావు కథనం ప్రకారం.. జిల్లాకేంద్రంలోని రైల్వేస్టేషన్ సమీపంలో గల రామాలయంలో గత జూన్ 9న చోరీ జరిగింది. పూజారి రాంశర్మ ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. సీసీ ఫుటేజీ ఆధారంగా నిందితుడు తిలక్ నగర్ కు చెందిన సయ్యద్ అఖార్ అలీని గుర్తించి రిమాండ్కు తరలించారు. కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. కోర్టు కానిస్టేబుల్ ఎన్.శ్రీనివాస్ సాక్షులను ప్రవేశపెట్టగా అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎన్.రవీందర్ విచారించి నేరం రుజువు చేశారు. ఈ మేరకు నేరస్తుడికి రెండేళ్ల జైలు శిక్ష విధిస్తూ మెజిస్ట్రేట్ తీర్పునిచ్చారు.

## చెక్ బౌన్స్ కేసులో ఒకరికి ఏడాది జైలు..

**మంచిర్యాల, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)**

చెక్ బౌన్స్ కేసులో ఒకరికి ఏడాది జైలుశిక్ష విధించడంతోపాటు అప్పుగా తీసుకున్న రూ.20 లక్షలు మొత్తం చెల్లించాలని స్థానిక కోర్టు జూనియర్ సివిల్ జడ్జి, ఫస్ట్లాస్ జ్యూడీషియల్ మెజిస్ట్రేట్ కె.నిరోష మంగళవారం తీర్పునిచ్చారు. కోర్టు కానిస్టేబుల్ ఎల్. శ్రీనివాస్ కథనం ప్రకారం.. హాజీపూర్‌కు చెందిన మాధవరపు రాజేశ్వర్రావు వద్ద ఆదిలా బాద్కు చెందిన వెంకటేశ్వర కన్స్ట్రక్షన్ మేనేజింగ్ పార్ట్నర్ సురభి కిషన్ రావు రూ.20 లక్షలు అప్పుగా తీసుకున్నాడు. పలుమార్లు అడిగిన ఇవ్వకపోవడంతో ష్యూరిటీగా రూ.10 లక్షల విలువ గల రెండు చెక్కులు ఇచ్చాడు. కిషన్ రావు బ్యాంకు ఖాతాలో 'డబ్బులు ఆలేనందన చెక్కులు బౌన్స్ అయ్యాయి. 2017లో రాజేశ్వర్రావు కోర్టులో చెయౌబౌన్స్ కేసు వేశాడు. విచారణ అనంతరం కిషన్రావుకు ఏడాది జైలు శిక్ష విధించడంతో పాటు రూ.20 లక్షలు రాజేశ్వర్రావుకు చెల్లించాలని మెజిస్ట్రేట్ తీర్పు వెలువరించారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

**భైంసా, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)**



మండలంలోని వానల్పాడ్ గ్రామంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాలు.. కుంటాల మండలం మెదన్పూర్ గ్రామానికి చెందిన భోజారం తన బంధువు సిద్దేశ్వర్‌తో కలిసి బైక్‌పై బైంసా వెళ్తున్నారు. అదే సమయంలో భైంసా నుంచి నిర్మల్ వైపు వెళ్తున్న లారీని వానల్వాడ్ వద్ద బైక్ ఎదురుగా వెళ్లి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో భోజారం, సిద్దేశ్వర్లకు తీవ్రగాయాలయ్యాయి. గమనించిన స్థానికులు క్షతగాత్రులను అంబులెన్సులో బైంసా ఏరియాస్పత్రికి తరలించారు.

# రెండో అంతస్తు పైనుంచి పడి మహిళ మృతి

**నిర్మల్, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)**



నిజామాబాద్ నగర పరిధిలోని బోర్గాం (పి) గ్రామంలో ఓ మహిళ ప్రమాదవశాత్తు రెండో 'అంతస్తు పైనుంచి పడి మృతిచెందింది. నిజామాబాద్ నాలుగోటౌన్ ఎస్సై శ్రీకాంత్ కథనం ప్రకారం.. నిర్మల్ జిల్లా కేంద్రంలోని బుధవార్పేటకు చెందిన కాలూరి నిహారిక (32)కు బోర్గాం నివాసి విజయ్ కుమార్‌తో 2007లో వివాహమైంది. వీరికి ఒక కూతురు, ఇద్దరు కుమారులు ఉన్నారు. నిహారికకు కొన్నేళ్లుగా ఆరోగ్యం, మానసికస్థితి బాగాలేదు. మంగళవారం మధ్యాహ్నం దుస్తులు ఆరేయడానికి రెండో అంతస్తు పైకి వెళ్లి ప్రమాదవశాత్తు కిందపడిపోయింది. తీవ్రగాయాలైన ఆమెను స్థానికులు జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. చికిత్సపొందుతూ మృతిచెందింది. మృతురాలి అన్నయ్య మురళి ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## బొగ్గు ఉత్పత్తి లక్ష్యసాధనకు కృషి చేయాలి



**బెల్లంపల్లి, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి ఏరియాకు 2024 - 25 ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యసాధన కోసం సంబంధిత డిపార్ట్మెంట్ అధికారులు, కార్మికులు కృషి చేయాలని ఏరియా జనరల్ మేనేజర్ శ్రీనివాస్ కోరారు. మంగళవారం గోలేటిలోని కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బొగ్గు ఉత్పత్తి వివరాలను వెల్లడిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏరియా లోని కైరిగూడ ఓసీపీలో డిసెంబర్ మాసంలో 4.20లక్షల టన్నులకు గాను, 3.84 లక్షల టన్నులతో 91 శాతం బొగ్గు ఉత్పత్తి జరిగిందన్నారు. ఏరియాలో 30.40క్యూబిక్ మీటర్ల ఓబిగాను, 36.71క్యూబిక్ మీటర్ల (121 శాతం)ఓబీని వెలికి తీశామని పేర్కొన్నారు. ఏరియా నుంచి 3.68లక్షల టన్నుల బొగ్గు రవాణా చేశామన్నారు. గోలేటి శ్రీ భీమన్న స్టేడియంలో నూతనంగా ఓపెన్ జిమ్ ప్రారంభిం చామన్నారు. సమావేశంలో డీజీఎం ఉజ్వల్ కుమార్ బేహరా, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ప్రశాంత్ పాల్గొన్నారు. డిసెంబర్ మాసంలో 91శాతం బొగ్గు సాధించినట్లు బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎం శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం గోలేటిలోని జిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బొగ్గు ఉత్పత్తి వివరాలను ఆయన మీడియాకు వెల్లడించా రు. కైరగూడ ఓపెన్ కాస్ట్ 4.21లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తికి గాను 3.84లక్షల టన్నుల ఉత్పత్తి 91 శాతం సాధించినట్లు, గత మాసంతో పోలిస్తే ఈ మాసం 20వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి అధికంగా సాధించినట్లు ఆయన పేర్కొన్నారు.

## సబ్సిడీపై జొన్న విత్తనాలు

**ఆదిలాబాద్, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)**

జాతీయ ఆహార భద్రతా పథకం కింద 2024-25 యాసంగిలో రైతులకు సబ్సిడీపై విత్త నాలు అందజేస్తున్నట్లు జిల్లా వ్యవ సాయ శాఖ అధికారి శ్రీధర్ స్వామి తెలిపారు. అధిక దిగుబడినిచ్చే రకాలైన జొన్న విత్తనాలను అందించడం జరుగుతుందన్నారు. ఆసక్తి గల రైతులందరూ తమ తమ మండ లంలో గల వ్యవసాయ విస్తరణ అధికారిని లేదా మండల వ్యవసాయ అధికారి ఏవో, ఏఈఓలను సంప్రదించాలని కోరారు. ఇందులో పూలే సుచిత్ర రకం మొత్తం 171 క్వింటాళ్ల జొన్నలు అందుబాటులో ఉన్నాయని, దీని క్వింటాల ధర రూపాయలు 6500 ఉండగా, సబ్సిడీ రూ.3వేలు మినహాయించి నాన్ సబ్సిడీ క్వింటాలకు 3500లకు అందించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా సీఎస్వీ 15రకం 342క్వింటా ళ్లు ఉన్నాయని, వీటి మొ త్తం ధర 6500 సబ్సిడీ 1500 రూపా యలు ఉందని, నాన్ సబ్సిడీ క్వింటా లకు రూ.5 వేలు చెల్లించి రైతులు కొనుగోలు చేసుకోవచ్చని కోరారు. జొన్న విత్తనాలను జిల్లాలోని అన్ని రైతు వేదికల్లో అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు.

"ప్రపంచమంతా స్వార్థంతో నిండిపోయింది. నేను ఒంటరి అయిపోయాను" అని మనలో మనం చాలా సార్లు అనుకునే ఉంటాం. ఇంతకీ ఒంటరి అవటం అంటే ఏమిటి? మనతో ఎవరూ లేకపోవటమే కదా. కానీ, మర్చిపోతున్న విషయం ఒకటుంది. మనమీద మనకు నమ్మకం లేనప్పుడే చిన్న ఫెయిల్యూర్‌ని కూడా భరించలేకపోతున్నాం. అంటే.. మనల్ని మనం నమ్మటం లేదు.



# ఒక ఫెయిల్యూర్ ఎదురైతేనే!

## సక్సెస్ అంటే తెలిసేది

**ఇంటర్వ్యూ, ఎగ్జామ్, స్టార్టప్ ఏదైనా కావచ్చు.. అన్నిసార్లూ మనం సక్సెస్ కాకపోవచ్చు. కానీ, అదే చివరి ప్రయత్నం కాదనే ఆలోచన రాకపోవటం.. మనమీద మనకు నమ్మకం లేకపోవడమే ఫెయిల్యూర్‌కి కారణంగా భావిస్తున్నాం. ఈ ఒక్క బలహీనత మీద పర్సనాలిటీ డెవలప్‌మెంట్ పేరుతో వందల కోట్ల బిజినెస్ జరుగుతోంది. పర్సనాలిటీ డెవలప్‌మెంట్ మీద వచ్చిన పుస్తకాలు కానీ, జరిగే క్లాసులు కానీ.. మొత్తంగా చెప్పేది ఒక్కటే. 'మిమ్మల్ని మీరు నమ్ముకోండి.. మీలో ఉన్న శక్తే మిమ్మల్ని నడిపిస్తుంది' అని. నిన్నటి కాలం మనకొక బతుకు పాఠాన్ని నేర్పింది..! కాలం ఒక్కరీతిగా సాగిపోదని... కాలానుగుణంగా మనమే దారి, దిశను మార్చుకోవాలని జీవన సత్యాన్ని చెప్పకనే చెబుతుంది. అందుకే... నిన్నటి చీకట్లను పూర్తిగా చెరిపేసి రేపటి కొత్త వెలుగును కళ్లనిండా నింపుకుందాం.. నూతన సంవత్సరం వేళ మనం కూడా గతం మరిచి కాలంతో పాటు జీవన గమనాన్ని మార్చుకుంటూ ముందుకుపోదాం.**

### పరాజయాలు.. పాఠం నేర్పటానికే..

ఏదైనా చేయాలనకున్నప్పుడు మనకు సలహాలిచ్చేవాళ్లు వందల్లో ఉంటారు. కానీ, వాటిలో ఏది ఫాలో అవ్వాలో మనకు మాత్రమే తెలుస్తుంది. పుట్టిన దగ్గరినుంచీ ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని ఉంటాం. కానీ ఒక్క ఫెయిల్యూర్‌కే కుంగిపోవటం ఎందుకు? అన్న ప్రశ్న చాలు మళ్లీ మనం లేచి నిలబడేందుకు. ఎవరు ఏది చెప్పినా మన నిర్ణయమే చివరిది అనుకున్నప్పుడు అప్పటిదాకా ఉన్న డిప్రెస్డ్ ఫీలింగ్ కనిపించదు. పసి ప్రాయంలో ఒక్క అడుగు వేయలేక కిందపడ్డ వాళ్లే.. నేడు ఎవరెస్ట్ శిఖరాన్ని తమ కాళ్ల కింద చూసుకుని ఆనందిస్తున్నారు. పరాజయాలు ఉన్నదే మనకు పాఠం నేర్పటానికి. ప్రపంచాన్ని ప్రభావితం చేయగల వ్యక్తులు చాలామంది అలాంటి పాఠాలు నేర్చుకున్నవాళ్లే.





### సోనీ.. ఇలా మొదలైంది..

రెండో ప్రపంచ యుద్ధం నుంచి తేరుకున్న జపాన్‌లో మసారు ఇబుకా, అకియో మోరిటా కలిసి ఓ ఎలక్ట్రానిక్ రైస్ కుక్కర్‌ను తయారు చేశారు. ఆ కుక్కర్ పనితీరు ఏమాత్రం బాగుండేది కాదు. అందులో అన్నం వండితే ఒక్కోసారి సరిగ్గా ఉడికేది కాదు. తినడానికి వీల్లేకుండా తయారయ్యేది. అయినా వాళ్లిద్దరూ వెనకడుగు వేయలేదు. ఎంతో కష్టపడి లోపాలను సరిదిద్దారు. అంతా కష్టపడ్డా వారు అమ్మగలిగింది వంద కుక్కర్లు మాత్రమే! ఈ ఎదురుదెబ్బల నుంచి నేర్చుకున్న పాఠాలతోనే వారు ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల సంస్థ 'టోక్యో త్సుషిన్ కోగ్యో'ను మొదలుపెట్టారు. అదే ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా విస్తరించిన సోనీ.

### హ్యారీపోటర్‌ను వద్దు పొమ్మన్నారు..




జేకే రౌలింగ్ రాసిన 'హ్యారీపోటర్' నవల ప్రపంచవ్యాప్తంగా ఎంత పాపులరో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. కానీ, హ్యారీ పోటర్ సిరీస్‌లో మొదటి నవల 12 సార్లు రిజెక్ట్ అయ్యింది. అయినా.. ఆ రిజెక్షన్‌లే రౌలింగ్‌కు పాఠం నేర్పాయి. అమెరికన్ రచయిత స్టీఫెన్ కింగ్స్ రచించిన మోస్ట్ పాపులర్ నవల 'క్యారీ' 30 సార్లు రిజెక్ట్ అయ్యింది. ఈ నవల విడుదలైన తర్వాత కూడా అందులో ఉండే కంటెంట్ చాల భయంకరంగా ఉందనే కారణంతో దీన్ని యునైటెడ్ స్టేట్స్ లో ఉన్న అన్ని స్కూళ్లలో నిషేధించారు.



### 3వేల సార్లు ఫెయిల్యూర్..

ఫెయిల్యూర్స్ ఎదురవటం అంటే మన గెలుపునకు బలమైన పునాది పడుతున్నట్టే. అందుకు విద్యుత్ బల్బ్ తయారీ కోసం థామస్ అల్వా ఎడిసన్ పడిన తపన ఓ ఉదాహరణ. ఎలక్ట్రిక్ బల్బ్ నుంచి వెలుతురు చూసేందుకు థామస్ ఎడిసన్ దాదాపు 3వేల సార్లు ఫెయిలయ్యాడు. అయినా ప్రయత్నాలు ఆపలేదు. ఆఖరికి అనుకున్నది సాధించాడు.



### ఒకప్పుడు రిజెక్ట్ అయినవాళ్లే..

ప్రపంచ వ్యాప్తంగా ఇప్పుడు సక్సెస్ ఫుల్ అనిపించుకున్న వాళ్లంతా ఒకప్పుడు రిజెక్ట్ అయినవాళ్లే.. మన టాలెంట్ గురించి పెట్టుకున్న నమ్మకాలు చెదిరిపోయేలాంటి ఓటమి ఎదురైతే ఎవరైనా జంకుతారు. కుంగిపోవడం, ఆ పనుల నుంచి పూర్తిగా తప్పుకోవడం, డిప్రెషన్‌లోకి వెళ్లిపోవడం కనిపిస్తుంటుంది. కానీ, చరిత్రలో తిరుగులేని విజయాలు సాధించిన ఏ మనిషి జీవితం చూసినా సక్సెస్ వెనుక వందలకొద్దీ ఫెయిల్యూర్స్ ఉంటాయి. కానీ, ఫెయిల్యూర్స్ లేకపోతే ఈ సక్సెస్ ఉండేది కాదని కూడా గమనించాలి. సామాన్యంగా ఏ మనిషికీ పుట్టుకతోనే అద్భుతాలు చేసే శక్తి ఉండదు. ఒక గొప్ప పని చేయడానికి ఓ పది లక్షణాలు కావాల్సి వస్తే.. మహా అయితే అందులో ఓ అయిదారు ఉంటాయి. మిగతావి మనం ఫెయిల్యూర్స్ నుంచి నేర్చుకునేవే.

### కుక్క మాంసాన్ని తిని..

వాల్ట్ డిస్నీ మొదటి యానిమేషన్ సంస్థ 'న్యూమన్ లాఫ్ ఓగ్రామ్'.. 1920లో ఈ సంస్థ తీవ్రమైన ఫైనాన్షియల్ క్రైసిస్‌లో పడింది. ఎంతగా అంటే.. కనీసం రెంట్‌లు కూడా చెల్లించలేని పరిస్థితి ఎదురైంది. కడుపు నింపుకునేందుకు బలవంతంగా కుక్క మాంసాన్ని తినేవాడట వాల్ట్ డిస్నీ. అలాంటి గడ్డు పరిస్థితులను ఎదుర్కొన్న ఆయన 1966లో చనిపోయే నాటికి.. ప్రస్తుత మన లెక్కల్లో చెప్పుకోవాలంటే దాదాపు 32వేల కోట్ల రూపాయలు సంపాదించారు.

### ఫస్ట్ అటెంప్ట్‌లోనే ఫెయిల్యూర్...

ప్రపంచ సంపన్నుల్లో ఒకరైన బిల్‌గేట్స్ అంటే అందరికీ తెలిసిన వ్యక్తే. మైక్రోసాఫ్ట్ ఫౌండర్‌గా అయన అంటే అందరికీ గౌరవం. కానీ, తాను తొలిసారి ఎంటర్‌ప్రిన్యూర్‌గా మొదలెట్టిన డేటా ప్రాసెస్ అండ్ ఎనలైజ్ చేసే కంపెనీ 'ట్రాఫ్ ఓ డేటా' డిజాస్టర్ అయ్యింది. ఆ తర్వాత దాన్నుంచి కోలుకుని ఎన్నో కొత్త ఆలోచనలతో మైక్రోసాఫ్ట్ కంపెనీ ప్రారంభించారు. అది ఇప్పుడు ఎందరికో ఆదర్శంగా నిలుస్తోంది. ఆ తర్వాత విజయపరంపరతో ప్రపంచంలోనే నెంబర్ వన్‌గా నిలిచారు.




### వీళ్లంతా ఫెయిల్యూర్ చూసినవాళ్లే..

హ్యారీపోటర్ రచయిత జె.కె.రౌలింగ్, రివల్యూషనరీ యాపిల్ సంస్థ అధినేత స్టీవ్ జాబ్స్, మైక్రోసాఫ్ట్ అధినేత బిల్ గేట్స్, విద్యుత్ బల్బ్ కనిపెట్టిన థామస్ ఎడిసన్, అమెరికా మాజీ అధ్యక్షుడు అబ్రహాం లింకన్, బాస్కెట్‌బాల్ లెజెండ్ మైఖెల్ జోర్డాన్, మోస్ట్ ఇన్‌ఫ్లూయెన్షియల్ ఫిల్మ్ మేకర్ స్టీవెన్ స్పీల్‌బర్గ్, మిక్కీ మౌస్ క్రియేటర్ వాల్ట్ డిస్నీ, పెయింటింగ్ ఆర్టిస్ట్ విన్సియెంట్ వాన్‌గో, హారర్ నవలా రచయిత స్టీఫెన్ కింగ్.. వీళ్లంతా ఫెయిల్యూర్స్‌ని ఎదుర్కొన్నవాళ్లే.. ఎన్నో ప్రయత్నాల తర్వాత వాళ్లు సక్సెస్‌ను చూశారు.



## పూర్వ వైభవం దిశగా చేర్యాల పెయింటింగ్

### చేర్యాల పెయింటింగ్ పట్ల

# ఆసక్తి కనబరుస్తున్న విద్యార్థులు

### జాతీయస్థాయి అవార్డు అందుకున్న ధనాలకోట నాగేశ్వర్

**ముథోల్, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)**

పూర్వ వైభవం దిశగా చేర్యాల పెయింటింగ్ కళ ముందుకు వెళుతుంది. ప్రస్తుత ఆధునిక యుగంలో ఎన్నో కళలు అంతరించి పోతున్నాయి. ఇందులో పెయింటింగ్ సైతం ఉంది. అయితే అంతరించి పోతున్న చేర్యాల పెయింటింగ్ కళ ప్రస్తుతం ప్రాచుర్యం పొందడంతో పూర్వ వైభవం సాదిస్తుంది. దాదాపు 400 సంవత్సరాల నుంచి ప్రాచీన కళ వెలుగులోకి వచ్చింది. చేర్యాల పెయింటింగ్ కళ సాంప్రదాయకళ, భారత ప్రభుత్వ హస్తకళ విభాగం ద్వారా గుర్తించబడింది. దేశంలోనే కాకుండా విదేశాల్లో సైతం చేర్యాల పెయింటింగ్ కళను నేర్చుకోవడానికి విద్యార్థులు ఆసక్తికరపరుస్తున్నారు. చేర్యాల పెయింటింగ్ కళ తెలంగాణ రాష్ట్రంలోని సిద్దిపేట జిల్లా చేర్యాల గ్రామానికి చెందినదిగా చెప్తారు. సాంప్రదాయకళలో అద్భుత నైపుణ్యం కలిగి డి. చంద్రయ్య కుమారుడైన ధనాలకోట నాగేశ్వర్ జాతీయ అవార్డు అందుకోవడంతో అధికంగా ప్రాచుర్యం పొందింది. కళా రూపంలో చిన్నతనం నుండి మునిగిపోయి అద్భుత నైపుణ్యాలను కనబరుస్తూ దేశ విదేశాలలో ఎందరికో కళను అందిస్తున్నారు. 2003లో రాష్ట్ర అవార్డును, 2004లో తెలుగు యూనివర్సిటీ అవార్డును, కళామణి అవార్డు అనేక అవార్డులు అందుకున్నారు. శిల్పారామం, సాలార్జంగ్ మ్యూజియం, హైదరాబాద్- చెన్నై -దేశ రాజధాని ఢిల్లీలో చేర్యాల పెయింటింగ్స్ చిత్రాలు ప్రముఖ స్థలంలో కనిపించడం తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణం. స్పీక్ మేసి వంటి సంస్థలలో చేర్యాల పెయింటింగ్ లో తన నైపుణ్యాన్ని పంచుకుంటూ దేశమంతట ఎన్నో వీర్కు షాపులు నిర్వహిస్తున్నారు. పెయింటింగ్స్ ఓవెన్ పురాణాలు- జానపద కథలు నుండి ఆకర్షణీయమైన కథలను ప్రదర్శిస్తాయి. అదేవిధంగా వాటిని వర్ణిస్తాయి. ఒక కథకుడు చిత్రాన్ని ఇచ్చే కథలను వివరిస్తాయి. చేర్యాల పెయింటింగ్ కళ అందరిని మంత్రముగ్ధులను చేస్తుంది. స్కూల్ పెయింటింగ్ విభాగంలో 2007లో భౌగోళిక సూచిక (జి)ట్యాగ్ ద్వారా దానిని ప్రత్యేక మూలం మరియు సాంస్కృతిక ప్రత్యేకతని గుర్తిస్తూ అర్హత పొందింది. గత వారం రోజుల నుండి మండల కేంద్రమైన ముథోల్ లోని రవీంద్ర ఉన్నత పాఠశాల, బాసరలోని ట్రిపుల్ ఐటీ తోపాటు బైంసాలోని పలు పాఠశాలల్లో విద్యార్థులకు పెయింటింగ్ లో చక్కని నైపుణ్యాన్ని నేర్పిస్తున్నారు. అంతరించిపోతున్న చేర్యాల పెయింటింగ్స్ కళా నైపుణ్యాన్ని విద్యార్థుల్లో పెంపొందించడం ద్వారా రాబోయే తరాలకు తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా ఉండే చేర్యాల పెయింటింగ్ ను సజీవంగా ఉంచేందుకు విశేషంగా కృషి చేస్తున్నారు.







# ఆసాంఘిక శక్తులపై ఉక్కుపాదం

### హత్యలు, నేరాలు, కేసుల తగ్గుముఖం - వార్షిక నేర నివేదిక వివరాలను వెల్లడించిన ఆదిలాబాద్ ఎస్పీ గౌష్ ఆలం

**ఆదిలాబాద్, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడానికి పోలీసు యంత్రాంగం నిరంతర కృషి చేస్తోందని, పోలీసు అధికారుల కృషి ఫలితంగా ఈ ఏడాది హత్యలు, నేరాలు, కేసులు తగ్గుముఖం పట్టాయని జిల్లా ఎస్పీ గౌష్ ఆలం తెలిపారు. మంగళవారం స్థానిక పోలీసు హెడ్ క్వార్టర్స్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వార్షిక నేర నివేదిక సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా అడ్డుకట్ట వేయడంలో జిల్లా పోలీసులు యంత్రాంగం సఫలీకృతమైనట్టు తెలియజేశారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా నమోదైన కేసులు, నేరాలు, హత్యలు తగ్గుముఖం పట్టినట్లు తెలియజేశారు. ముఖ్యంగా మాదకద్రవ్యాలను, గంజాయిని అదుపు చేయడంలో జిల్లా పోలీసులు ముందుంటు ఘనసీయంగా ప్రగతిని సాధించినట్లు తెలియజేశారు. దేశవ్యాప్తంగా సైబర్ నేరగాళ్ల ద్వారా బాధింపబడిన బాధితుల మరియు పోగొట్టుకున్న డబ్బును తిరిగి అందించడంలో సైబర్ విభాగం కీలక పాత్రను పోషించినట్లు తెలియజేశారు. రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పటికీ రోడ్డు ప్రమాదాలలో మరణించిన వారి సంఖ్య తగ్గుముఖం పట్టణంలో జిల్లా పోలీసుల పనితీరు కనబడుతుందన్నారు. జిల్లా పోలీసుల ద్వారా ప్రజలకు చేరువలో చేసిన కార్యక్రమాలను ఆయన వివరించారు. మెడికల్ క్యాంపులు, మారుమూల ఆదివాసి గిరిజన గ్రామ ప్రజలు వైద్య సదుపాయాల అందజేయడానికి గుడిహత్నూర్ మండలం సూర్యగుడ గ్రామంలో మరియు గాదిగూడ మండలం ఝరి గ్రామంలో మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రక్తహీనత జిల్లా ప్రజలు బాధపడుతున్న సమయంలో పోలీసు ఫ్లాగ్ డే సందర్భంగా మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపు ఏర్పాటు చేసి 275 యూనిట్ల రక్తాన్ని జిల్లా బ్లడ్ డొనేషన్ క్యాంపునకు అందజేయడం జరిగిందని, అదే విధంగా జిల్లాలోని ఆదివాసి, గిరిజన యువత, ఇతర వర్గాల వారు అభివృద్ధి చెందాలని లక్ష్యంతో పట్టణంలో మెగా జాబ్ మేళాను ఏర్పాటు చేసి 325 మంది అభ్యర్థులకు సెక్యూరిటీ విభాగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు. యువత క్రీడల్లో ఆసక్తి కనబరుస్తూ జాతీయ స్థాయికి ఎదగాలని వాలీబాల్ జిల్లా స్థాయి టోర్నమెంటు నిర్వహించి 80 జట్లు పాల్గొనే విధంగా మొదటి ద్వితీయ తృతీయ బహుమతులను అందజేసి ప్రోత్సహించడం జరిగిందన్నారు. అదేవిధంగా పట్టణాలకు దూరంగా నివసించే ఆదివాసి గిరిజన యువతకు 10 క్రికెట్ కిట్లను, 50 వాలీబాల్ కిట్లను, 50 ఫుట్బాల్ కిట్లను అందజేశామన్నారు. గాదిగూడ మండలంలోని పలు గిరిజన గ్రామాల ప్రజలకు 350 బ్లాంకెట్లను పంపిణీ చేశామన్నారు. జిల్లాలో టాస్క్ ఫోర్స్ ద్వారా నమోదైన పలు కీలకమైన కేసులు ఆరు నకిలీ విత్తనాల కేసులు నమోదు, 12 మంది అరెస్టు, రూ 10,39,285/- విలువ గల విత్తనాలు స్వాధీనం చేసుకున్నారు. 77 గంజాయి కేసులో నమో దు ద్వారా, 152 వ్యక్తులపై కేసు నమోదు చేస్తూ వారి వద్ద నుండి 1044 కేజీల గంజాయి స్వాధీనం చేసుకుని, దాని విలువ బహిరంగ మార్కెట్లో 2,24,64,550/- విలువ ఉంటుందన్నారు. రాయితీ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న నిలువచేసిన 25 కేసులను నమోదు చేసి 45 మందిని అరెస్టు చేసి వారి వద్ద నుండి 1591 క్వింటల్లా రాయితీ బియ్యాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగింది దాని విలువ 26,65,395/-. 98 పేకాట కేసులను నమోదు చేస్తూ 572 మంది వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుండి 11,97,790/- రూపాయలను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ముఖ్యంగా జిల్లా వ్యాప్తంగా రెండు ఆమ్స్ ఆక్ట్ (అక్రమ ఆయుధాల) కేసులను నమోదు చేస్తూ 13 మందిని అరెస్టు చేసి వారి వద్ద నుండి 4- (7.65ఎంఎం) పిస్టల్లను, 8- మ్యాగజైన్‌లను స్వాధీనం చేసుకోవడం జరిగింది. గుట్కా 78 కేసులను నమోదు చేసి 123 మందిని అదుపులోకి తీసుకొని దాదాపు వారి వద్ద నుండి రూ 1,86,77,510/- స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. అదే విధంగా జిల్లా వ్యాప్తంగా క్రికెట్ బెట్టింగ్ రెండు కేసులు, ఇసుక మాఫియా ఏడు కేసులు, వ్యభిచారం 5 కేసులు, నమోదు చేయడం జరిగిందని తెలిపారు. సైబర్ ద్వారా ఈ సంవత్సరం 108 ఫిర్యాదులు రాగా వాటిని ఎఫ్ఐఆర్‌గా బదిలీ చేసి సైబర్ క్రైమ్ ద్వారా 32,28,674/- రూపాయలను ఫ్రీజ్ చేసి తిరిగి బాధితులకు అందజేయడం జరిగిందన్నారు. సిఈఐఆర్ పోర్టల్ ద్వారా బాధితులు పోగొట్టుకున్నటువంటి 1969 ఫిర్యాదులు రాగా వాటిలో 546 మొబైల్ ఫోన్ లను తిరిగి వారికి అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. డయల్ 100 ద్వారా ఈ సంవత్సరం 17,086 ఫోన్ కాల్స్ రాగా వాటన్నింటినీ సుమారుగా ఏడు నిమిషాలలో సంఘటనా స్థలాలకు చేరుకుని పరిష్కరించామన్నారు. ఇక జిల్లాలో 2023 - 3275, 2024 - 3034 కేసులు నమోదైనట్లు తెలిపారు. ఇందులో కోర్టులోలో నేర నిరూపణ జరిగినవి. 2023 - 2164 కేసులలో 908 కేసులు నేరనిరూపణ, 2024 - 1714 కేసులలో 729 కేసుల నేర నిరూపణ, హత్య కేసులు 2023 - 18, 2024 - 13, రోడ్డు ప్రమాదాల కేసులు, 2023 - 287 (మరణాలు-127, గాయాలు 133) 2024 - 346 ( మరణాలు 133, గాయాలు 195) ఆర్థిక నేరాలు 2023 - 266, 2024 - 344. వరకట్న మరణాలు 2023 - 1, 2024 - 4, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 2023 - 6753, 2024 - 5583, అత్యాచారాలు 2023 - 38, 2024 - 45, చీటింగ్ కేసులు 2023 - 130, 2024 - 190 వీటితోపాటు ఆదిలాబాద్ జిల్లాను ప్రశాంతంగా ఎలాంటి శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా జిల్లా పోలీస్ యంత్రాంగం 24 గంటలు అప్రమత్తంగా ఉంటూ విధులను నిర్వర్తించడం జరిగిందని తెలిపారు. గడిచిన పార్లమెంటు ఎలక్షన్లలో ఎలాంటి చిన్న అవాంఛనీయ సంఘటన కూడా చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో పూర్తి చేయడం జరిగిందని ఈ ఎలక్షన్ల నందు దాదాపు 68 లక్షల నగదు 3200 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకుని 223 మద్యం కేసులను నమోదు చేయడం జరిగిందని తెలిపారు. అడవుల జిల్లా ఆదిలాబాద్ నందు ఆదివాసీలతో మమేకమైతు ఆదివాసీలు పోలీసుల సత్సంబంధాలను మెరుగుపరచుకుంటూ మెడికల్ క్యాంపులను స్పోర్ట్స్ మీట్లను బ్లాంకెట్ల పంపిణీ లాంటివి నిర్వహిస్తూ ఆదివాసీల ను ఎప్పటికప్పుడు చైతన్య పరిస్థితి అభివృద్ధికి పాటుపడేలా అవగాహనను కల్పించడం జరుగుతుందన్నారు. జిల్లాలో వరదలు విపత్కాల సమయాలలో సత్వర సహాయం కోసం జిల్లా పోలీస్ యంత్రాంగంతో డిడిఆర్ఎఫ్ బృందాన్ని స్థాపించి వారికి హైదరాబాద్ నందు ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలచే శిక్షణను అందించి నిష్ణాతులుగా తీర్చిదిద్దడం జరిగిందని ఎలాంటి వరదల సమయంలో ఆపత్కాల సమయంలో విపత్తుల సమయంలో సత్వర ఆస్తి ప్రాణ నష్టం కాకుండా జిల్లా పోలీస్ యంత్రాంగం అప్రమత్తమై ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బిసురేందర్ రావు, డిఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, సిహెచ్ నాగేందర్, సిఐలు రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ఎస్ఐలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# కొత్త ఆశలతో.. సంవత్సరంలోకి

**నూతన వేడుకలను ఉమ్మడి ఆదిలాబాద్ ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ముఖ్యంగా యువత మస్త్‌గా ఎంజాయ్ చేశారు. పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ నూతన సంవత్సరానికి స్వాగతం పలకడం కోసం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. నూతన సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికేందుకు స్నేహితులతో కలిసి వేడుకల్లో పాల్గొనేందుకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ముఖ్య పట్టణాలు, ఫాం హౌజ్‌లు, హెూటళ్లను ముందుగానే బుక్ చేసుకున్నారు. మంగళవారం ఉదయం నుంచే మాంసం, మద్యం కొనుగోళ్లు ఊపందుకున్నాయి. పోలీస్‌శాఖ డీజేల నిషేధం, డ్రంకెన్ డ్రైవ్ ఆంక్షలు విధించినప్పటికీ 31న రాత్రి యువత పెద్ద మొత్తంలో పార్టీల్లో మునిగి తేలింది. మ్యూజిక్ సిస్టం ఏర్పాటు చేసి, డ్యాన్సుల్లో మునిగి తేలారు.**



కాల చక్రంలో మరో ఏడాది కనుమరుగైంది. 2024 ఎన్నో చేదు జ్ఞాపకాలను, సంఘటనలను, విషాదాలను, సంతోషాలను మిగిల్చింది. గడిచిన ఏడాది మిగిల్చిన అనుభవాలను గుర్తు చేసుకుంటూ 2025 నూతన సంవత్సరానికి కోటి ఆశలతో మంగళవారం రాత్రి స్వాగతం పలికారు. జిల్లా ప్రజలు ఆనందోత్సవాల మధ్య సంబరాలను జరుపుకున్నారు. 2025 సంవత్సరం అంతా మంచి జరగాలని కోరుకుంటూ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మద్యం, మాంసం, చికెన్, కేక్‌లు, కూల్ కేక్‌లు, రంగవల్లుల రంగుల అమ్మకాలు జోరుగా కొనసాగాయి. వైన్స్ షాపుల వద్ద మద్యం ప్రియులు పెద్ద ఎత్తున చేరుకుని కొనుగోలు చేశారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా చికెన్, మాంసం విక్ర యాలు అమ్మకాలు జోరుగా సాగాయి. అర్ధరాత్రి 12గంటలు దాటగానే 2025 నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ టపాసుల మోతలతో గ్రామాలు, మండలాలు మార్మోగాయి. కేక్‌కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ సంబురాలు జరుపుకున్నారు. యువకులు నూతన సంవ త్సరానికి స్వాగతం పలుకుతూ బైక్‌ల మీద ప్రధాన వీధుల్లో తిరుగుతూ కేరింతలు కొట్టారు. గ్రామాల్లో యువకులు పొలాల వద్ద డీజే సౌండ్స్ మధ్య మద్యం సేవిస్తూ డ్యాన్స్‌లు చేశారు. చాలావరకు ప్రజలు ఇళ్ల వద్ద న్యూ ఇయర్ వేడుకలు జరుపుకున్నారు. పలు హోటళ్లలో బిర్యానీ పార్సిల్స్ ఎక్కువగా అమ్ముడుపోయాయి. న్యూ ఇయర్ సందర్భంగా బేకరీలు, స్వీట్ హౌస్‌లు సందడిగా మారాయి. న్యూ ఇయర్ కేకులు వివిధ డిజైన్లలో దర్శనమిచ్చాయి. అలాగే మటన్, చికెన్ షాపులు వినియోగదారులతో కిటకిటలాడాయి. సాయంత్రం నుంచే విందులు, సంబరాల కార్యక్రమాలు మొదలయ్యాయి. రాత్రి 12 దాటి కొత్త సంవత్సరంలోకి ప్రవేశించగానే కేక్ కట్ చేసి, టపాసులు పేల్చి సంబరాలు జరిపారు. సంబరాలు అంబరాన్ని అంటాయి. వాడవాడల యువతియువకుల, పిల్లలు, పెద్దలు కేరింతలు, శుభాకాంక్షలు, సెల్ ఫోన్ ద్వారా మెసెజ్‌లు పంపుతూ నూతన సంవత్సర సంబరాలను ఘనంగా జరుపుకున్నారు.

## మద్యం, మాంసం అమ్మకాల జోరు...

నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మద్యం విక్రయాలు జోరుగా సాగాయి. చికెన్, మాంసం, చేపల అమ్మకాలు కూడా జోరందుకున్నాయి. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా జిల్లాలో పెద్ద మొత్తంలో మాంసం కొనుగోళ్లు జరిగాయి. జిల్లా కేంద్రంలోని పాత వుంచిర్యాల వంతెన సమీపంతోపాటు హాజీపూర్ మండలం వేంపల్లి గ్రామంలోని మేకల మండీల్లో పెద్ద మొత్తంలో మేకలను విక్రయించారు. జిల్లాలోని కోల్‌బెల్ట్‌తో పాటు వివిధ ప్రాంతాల్లోని మటన్ షాపుల్లో సుమారు రూ. కోటి విలువగల మాంసం విక్రయాలు జరిగినట్లు మండీల నిర్వాహకులు చెబుతున్నారు. వీటికి అదనంగా పాత మంచిర్యాల సమీపంలోని రంగంపేట, శ్రీరాంపూర్, తాండూర్ ఐబీ, పెద్దపల్లి జిల్లా రాజారాంపల్లి, తదితర ప్రాంతాల నుంచి జిల్లా వాసులు పెద్ద మొత్తంలో మేకలు కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. అలాగే చికెన్ సెంటర్లలో సైతం భారీ అమ్మకాలు భారీగా నమోద య్యాయి. డిసెంబరు 31ని పురస్కరించుకొని ఒక్క మంచిర్యాల జిల్లా కేంద్రం లోనే రూ. 60 లక్షల విలువ గల చికెన్ అమ్మకాలు జరిగినట్లు తెలుస్తోంది.

## మందుబాబులకు కఠిన నిబంధనలు....

న్యూ ఇయర్ వేడుకల్లో భాగంగా మద్యం సేవించి వాహనాలు నడిపేవారికి పోలీస్‌శాఖ కఠిన నిబంధనలు విధించింది. మద్యం మత్తులో వాహనాలు జరిపితే ప్రమాదాలు జరిగే అవకాశం ఉండటంతో పై విధంగా నిర్ణయం తీసుకుంది. వివిధ పోలీస్ స్టేషన్‌ల పరిధిలో భారీ ఎత్తున పోలీసులు డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. రెండు మూడు రోజుల ముందు నుంచే డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు ఏర్పాటు చేస్తామని పోలీస్‌శాఖ ప్రకటించింది. మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికి భారీ మొత్తంలో జరిమానా విధించారు.



## ఆదివాసుల సమస్యల పరిష్కారంలో
# రాయి సెంటర్ వ్యవస్థనే కీలకమైనది


ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**ఉట్నూర్, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)** గోండ్వాన పంచాయతీ రాయిసెంటర్లే ఆదివాసీలకు న్యాయస్థానాలని, ప్రతి సమస్యకు పరిష్కారం అక్కడే లభిస్తుందని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. మంగళవారం ఉట్నూర్ మండలంలోని కేబి కాంప్లెక్స్ పీఎంఆర్సి భవనంలో జరిగిన గోండ్వాన పంచాయతీ రాయిసెంటర్ 38వ వార్షికోత్సవ మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆదివాసుల సమస్యల పరిష్కారం కోసమే ఆనాడు ఆదివాసీ పెద్దలు గోండ్వాన పంచాయతీ రాయిసేంటర్ వ్యవస్థను నిర్మాణం చేసుకొని, సమస్యల పరిష్కారం కోసం రాయిసెంటర్ సార్మేడిలు పాటు పడుతున్నారన్నారు. ఆదివాసీల సమస్యల పరిష్కారంలో రాయి సెంటర్ల పాత్ర చాలా కీలకమని తెలిపారు. ఆదివాసి సమాజంలో ఇంత పెద్ద సమస్య వచ్చినా రాయి సెంటర్ వ్యవస్థలోనే పరిష్కరించబడుతుందని తెలిపారు. ఆదివాసీల సంస్కృతి సంప్రదాయాలను నేటికీ కాపాడుతుంది గోండ్వాన పంచాయతీ రాయిసెంటర్లేనని పేర్కొన్నారు. అన్ని ఆదివాసీ సంఘాలు రాయిసెంటర్ల అధీనంలోనే నడవాలని సూచించారు. రాయి సెంటర్ వ్యవస్థ స్వయం ప్రతిపత్తి కలిగి ఉంటుందని,ప్రతి ఒక్కరూ రాయిసెంటర్ వ్యవస్థ చూపిన మార్గాన్నే అనుసరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సార్మేడీలు,గ్రామ పటేల్లు, దేవారిలు, వివిధ ఆదివాసీ, ఉద్యోగ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సరిహద్దుల్లో పులుల సంచారం

**సిర్పూర్(టి) సరిహద్దు అటవీ ప్రాంతంలో రెండు పులుల సంచారం**
**అటవీ ప్రాంతంలో ఆడ, మగ పులి అడుగులను గుర్తించినట్లు వెల్లడి**
**అటవీ సమీప గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని**
**డీఎఫ్ఓ నీరజ్ కుమార్ సూచన**



**ఆసిఫాబాద్, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)**
సిర్పూర్ (టి) మహారాష్ట్ర సరిహద్దు అటవీ ప్రాంతంలో రెండు పులుల సంచారం ఉందని డీఎఫ్ఓ నీరజ్ కుమార్ తెలిపారు. మంగళవారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. గత కొన్ని రోజులుగా సరిహద్దులోని అటవీ ప్రాంతంలో ఆడ, మగ పులి అడుగులను గుర్తించినట్లు, అందులో మగ పులి మహారాష్ట్ర వైపు వెళ్లగా, ఆడ పులి మాత్రం మన జిల్లా సరిహద్దు ప్రాంతంలోనే సంచారిస్తుందని చెప్పారు. ఆడపులి కోసం మళ్లీ మగ పులి వచ్చే అవకాశం ఉందని, వాటి కదలికలను అటు మహారాష్ట్ర, ఇటు మన జిల్లా అటవీ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు ట్రాకింగ్ చేస్తూ సమాచారాన్ని ఇచ్చిపుచ్చు కుంటున్నట్లు డీఎఫ్ఓ పేర్కొన్నారు.

# నిర్మల్ ఉత్సవాలను విజయవంతం చేయాలి

**నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ ఉత్సవాలకు ఘనంగా నిర్వహించేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్మల్ ఉత్సవాల కార్యక్రమం ఏర్పాట్లపై నిర్వహించిన సమావేశం లో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్‌లతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 'నిర్మల్ ఉత్సవాలు' పేరిట జనవరి 6నుంచి 8 వ తేదీ వరకు పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు సందర్శకులకు అనుమతి ఉంటుందని తెలిపారు. సాయంత్రం వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని, అధికారులకు కేటాయించిన బాధ్యతలను పకడ్బందీగా నిర్వహించి నిర్మల్ ఉత్సవాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. నిర్మల్ ఉత్సవాలు లో భాగంగా నిర్మల్ చరిత్ర తెలిసేలా వివిధ శాఖల నుంచి స్టాళ్లను ఏర్పాటు చేయాలన్నారు. మహిళా స్వయం సంఘాల ఉత్పత్తులు, వ్యవసాయ, కొయ్య బొమ్మలు, పెయింటింగ్స్, హస్త కళలు, పుస్తకాలు, దుస్తులు, తినుబండారాల స్టాళ్లను ఏర్పాటు చేయాలని తెలిపారు. నిర్మల్ ఉత్సవాల కార్యక్రమంపై హోర్డింగ్ లు, కరపత్రాల ద్వారా ప్రజలకు విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. జిల్లాకు చెందిన ప్రముఖ వ్యక్తులను గుర్తించి వారిని ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలని తెలిపారు. నిర్మల్ జిల్లా చరిత్రను తెలిపే విధంగా పుస్తక ప్రదర్శనను ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రజలను ఆకట్టుకునే విధంగా అందమైన విద్యుత్ దీపాలతో ముస్తాబు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. పార్కింగ్ ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలనీ, అగ్నిమాపక, అత్యవసర వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని సూచించారు. ఆసక్తి కలిగిన ప్రజలు ఎవరైనా తమ ఉత్పత్తుల స్టాళ్లను ఈ కార్యక్రమంలో ఏర్పాటు చేయాలనుకుంటే ఈ వెబ్ సైట్ ద్వారా తమ వివరాలను నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఇతర వివరాల కోసం 98499 13071 ఫోన్ నంబరును సంప్రదించాలాన్నారు. ఈ సమావేశంలో ప్రణాళిక అధికారి జీవరత్నం, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, డీఈఓ పి.రామారావు, డిఆర్డిఓ విజయలక్ష్మి, డిపిఓ శ్రీనివాస్, లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, డీఎంహెచ్ఓ రాజేందర్, డిఎస్ఓ కిరణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్, డిపిఆర్ఓ విష్ణువర్ధన్, మెప్మా పిడి సుభాష్ పాల్గొన్నారు.

## ఉత్తమ పోలీసులకు సేవా
# పతకాలు ప్రకటించిన ప్రభుత్వం

**ఆదిలాబాద్‌లో 18 మంది పోలీసులకు సేవా పతకాలు**
**వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ గౌస్ ఆలం**




**ఆదిలాబాద్, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో 18 మందికి పోలీసు పథకాలు వచ్చినట్లు ఎస్పీ గౌస్ ఆలం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా పథకాలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. 18 మందిలో ఇద్దరికీ ఉత్తమ సేవ, 16 మందికి సేవ పథకాలు వచ్చాయని పేర్కొన్నారు. పథకాలు అందుకోనున్న అధికారులకు అభినందనలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. పోలీసు వ్యవస్థలో విధినిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచి, విధులలో అంకితభావం, క్రమశిక్షణతో అహర్నిశలు పోలీసు వ్యవస్థకు పాటుపడిన వారికి తగిన ప్రతిఫలం లభిస్తుందని పేర్కొన్నారు.

### ఉత్తమ సేవ పథకాలను పొందిన అధికారులు..

సలాం దిలీప్, ఏఎస్ఐ ఉట్నూర్, సయ్యద్ అన్వర్ ఉల్ హక్, డిఎస్‌బి ఎస్ఐ.

### సేవా పథకం పొందిన అధికారులు..

సిహెచ్ నాగేందర్, ఉట్నూర్ డీఎస్పీ, సురేందర్ రెడ్డి, డిసిఆర్బి డిఎస్పి, ఎస్.శేషారావు, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్, అటాచ్ నిజామాబాద్, జి గౌరయ్య, ఏ ఆర్ ఎస్ ఐ, ఎ ఆర్ అదిలాబాద్, రాథోడ్ మారుతి, ఏఎస్ఐ, నేరడిగొండ, జె. గున్వంత్, ఏఆర్ఎస్ఐ, ఏ ఆర్ ఆదిలాబాద్, పి.గోవిందరావు, ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ అదిలాబాద్, రాథోడ్ భరత్, హెడ్ కానిస్టేబుల్ డిటిసి, బి.సంతోష్ హెడ్ కానిస్టేబుల్ డిసిఆర్బి, జె.భారతి, ఉమెన్ హెడ్ కానిస్టేబుల్, డబ్ల్యూపీఎస్. బి.గంగారెడ్డి, గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్, ఎం. దేవిదాస్, రూరల్ పోలీస్ స్టేషన్, ఎస్. సీతారామరాజు, ఏ ఆర్ కానిస్టేబుల్, ఎం. భూమన్న, ఏఆర్ కానిస్టేబుల్, ఎస్. స్వామి, జైనథ్ పోలీస్ స్టేషన్, సిహెచ్ దేవిదాస్, డిస్టిక్ స్పెషల్ బ్రాంచ్ ఆదిలాబాద్. ఉత్తమ సేవా పతకాలను ఎంపికైన జిల్లా పోలీసు సిబ్బందికి ఈ సందర్భంగా ఎస్పీ గౌస్ ఆలం శుభాకాంక్షలు తెలిపారు.

# అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకే తనిఖీలు

**రామగుండం సీపీ ఎం.శ్రీనివాస్**

**మంచిర్యాల, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)**
నూతన సంవత్సర వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకే కమిషనరేట్ వ్యాప్తంగా ముమ్మర తనిఖీలు నిర్వహించడం జరిగిందని రామగుండం సీపీ ఎం.శ్రీనివాస్ అన్నారు. మంగళవారం అర్ధరాత్రి జిల్లా కేంద్రంలోని ఐబీ ప్రాంతంలో నిర్వహించిన ప్రత్యేక తనిఖీలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ శాంతి భద్రతలను రక్షించేందుకు, అసాంఘిక కార్యకలాపాలను అడ్డుకోవడంలో, నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరిగేందుకు పోలీస్ అధికారులు తీసుకున్న చర్యలు సఫలీకృతమయ్యాయన్నారు. అందరికీ 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేయడంతో వాహనాలను పోలీస్ స్టేషన్ కు తరలించారు. రామగుండం డీసీపీ అడ్మిన్ రాజు, మంచిర్యాల డీసీపీ భాస్కర్, మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్, ఏఆర్ ఏసీపీ సుందర్ రావు, సిఐలు ప్రమోద్ రావు, కె.నరేష్ కుమార్, ట్రాఫిక్ సీఐ సత్యనారాయణ పాల్గొన్నారు.

